9th HAPPY ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 11 సంచిక :334 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం, 8 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :334 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 8 August 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



## చంద్రబాబును ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని

- చంద్రబాబుకి వయసు పెరిగే కొద్దీ సంకుచిత ఆలోచనా ధోరణి పెరిగిపోతోందన్న పేర్ని నాని
- పులివెందులలో గెలిచి వాపును చూపించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా
- జగన్ అధికారంలోకి వస్తే మీ గతి ఏమవుతుందో ఆలోచించుకోవాలని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకి వయసు పెరిగే కొద్దీ సంకుచిత ఆలోచనా ధోరణి పెరిగిపోతోందని ఆయన మండిపడ్డారు. ఖాళీగా ఉన్న స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిందేనని... అయితే, కేవలం పులివెందుల జడ్పీటీసీకి మాత్రమే బైఎలెక్షన్ పెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా పులివెందుల జెడ్పీటీసీకి నామినేషన్ వేశామని చెప్పారు.

వైసీపీ నామినేషన్ వేసినప్పటి నుంచి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రౌడీలను దించారని పేర్ని నాని దుయ్యబట్టారు. చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలను కేవలం సినిమాల్లోనే చూస్తుంటామని అన్నారు. కానీ, ఇప్పుడు చంద్రబాబు వాటిని అందరికీ నేర్పిస్తున్నారని చెప్పారు. బీసీ నేత అయిన వైసీపీ ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్, రాముపై దాడి చేయించారని మండిపడ్డారు. కత్తులు, రాడ్లతో పైశాచికంగా దాడి చేశారని, కార్లను ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

-2లో..

# నేతన్నల సంక్షేమానికి మంత్రి నారా లోకేశ్ కృషి అభినందనీయం





- ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ.25 వేలు 'నేతన్న భరోసా' కింద సాయం
- చేనేత మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు
- చేనేత ఉత్పత్తులపై 5% జీఎస్టీ రీయింబర్స్‌మెంట్
- ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం

పెన్ పవర్ డెస్క్:చేనేత కార్మికుల సంక్షేమం, వారి అభివృద్ధి పట్ల మంత్రి నారా లోకేశ్ చూపిన చిత్తశుద్ధి, పట్టుదల అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఓటమి పాలైనప్పటికీ మంగళగిరి ప్రజలను, ముఖ్యంగా నేతన్నలను అంటిపెట్టుకుని వారి కోసం పనిచేసిన లోకేశ్ కృషి వల్లే ఈరోజు ప్రభుత్వం చేనేతలకు మరింత మేలు చేయగలుగుతోందని అన్నారు. నేడు మంగళగిరిలో జరిగిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత వర్గానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇస్తూ పలు కీలక వరాలను ప్రకటించారు. మంగళగిరిలో మంత్రి లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'వీవర్‌శాల'ను సందర్శించిన అనంతరం చంద్రబాబు ప్రసంగించారు. "గత ఎన్నికల్లో ఓడిపోయినా మంగళగిరిని వీడకుండా, ఇక్కడి నేతన్నల కోసం లోకేశ్ నిరంతరం శ్రమించారు. ప్రతిపక్షంలో ఉండగానే 873 మందికి అత్యాధునిక రాట్నాలు అందించారు. 20 మగ్గాలతో వీవర్‌శాల ఏర్పాటు చేసి, 3,000 కుటుంబాలకు అండగా నిలవడం పేదల పట్ల, చేనేతల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం. ఒకప్పుడు 5,000 ఓట్ల తేడాతో ఓడిన చోటే, ఈసారి 91 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలవడం ఆయన సేవకు ప్రజలు ఇచ్చిన తీర్పు" అని చంద్రబాబు కొనియాడారు.

### నేతన్నలపై చంద్రబాబు వరాల జల్లు

ఈ సందర్భంగా రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల హామీలను నెరవేరుస్తూ, ప్రతి చేనేత కుటుంబానికి 'నేతన్న భరోసా' పథకం కింద ఏటా రూ.25,000 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. అంతేకాకుండా, ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 93 వేల చేనేత, 50 వేల మరమగ్గాల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని,

-2లో..

## రైతుల కోసం ఎంతటి మూల్యమైనా చెల్లిస్తా..

### అమెరికాకు ప్రధాని మోదీ గట్టి కౌంటర్

భారత ఎగుమతులపై మరో 25 శాతం సుంకం పెంచిన అమెరికా

రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్న ప్రధాని మోదీ

దేశ రైతుల కోసం భారత్ సిద్ధంగా ఉందన్న ప్రధాని



పెన్ పవర్ డెస్క్: దేశ రైతుల ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని, వారి కోసం ఎంతటి మూల్యం చెల్లించడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసిన మరుసటి రోజే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నందుకు ప్రతీకార చర్యగా భారత ఎగుమతులపై అమెరికా బుధవారం అదనంగా 25 శాతం సుంకాన్ని విధించిన విషయం తెలిసిందే. గత నెల 20న విధించిన 25 శాతంతో కలిపి ఇప్పుడు మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో జరిగిన ఎం.ఎస్. స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడారు. "రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలే మాకు అత్యంత ప్రాధాన్యం. ఈ విషయంలో భారత్ ఎన్నటికీ రాజీపడదు. ఇందుకోసం నేను వ్యక్తిగతంగా భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని తెలుసు. అయినా నేను సిద్ధంగా ఉన్నాను. దేశ రైతుల కోసం భారత్ సిద్ధంగా ఉంది" అని ఆయన తేల్చిచెప్పారు. అమెరికా చర్యపై భారత విదేశాంగ శాఖ కూడా తీవ్రంగా స్పందించింది. రష్యా చమురు దిగుమతుల విషయంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం "అన్యాయమైన, అహేతుకమైన చర్య" అని పేర్కొంది. దేశ ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేసింది. 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకునే తమ దిగుమతులు ఉంటాయని తెలిపింది.

## ఈసీ చేతిలో ప్రజాస్వామ్యం ఖూనీ... మోదీ కోసమే!

- ఈసీ, బీజేపీ కుమ్మక్కయ్యాయన్న రాహుల్ గాంధీ
- ఎన్నికల ప్రక్రియను ఈసీనే నీరుగారుస్తోందని ఆరోపణ
- మహారాష్ట్రలో 5 నెలల్లో కోటి ఓట్లు పెరగడంపై ప్రశ్నలు
- ఓటర్ల జాబితాల్లో తీవ్ర అవకతవకలున్నాయని విమర్శ
- సీసీటీవీ ఫుటేజ్, డేటా ఇవ్వట్లేదన్న రాహుల్



పెన్ పవర్ డెస్క్:కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)పై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఈసీ ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే సంస్థగా కాకుండా, దాన్ని ఓ క్రమపద్ధతిలో కూల్చివేయడానికి సహకరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. బీజేపీతో

-2లో..

## అమెరికా-భారత్ మధ్య పెరిగిన గ్యాప్...

### అవకాశాన్ని అనుకూలంగా మలుచుకునే దిశగా పాకిస్థాన్

- ట్రంప్ సుంకాలతో అమెరికా, భారత్ మధ్య పెరిగిన గ్యాప్
- తమ దేశ ప్రయోజనాలే ముఖ్యమంటున్న భారత్
- ట్రంప్ తీరును తప్పుబడుతున్న సొంత పార్టీ నేతలు
- అమెరికాతో బంధాలను బలోపేతం చేసుకునే దిశగా పాక్ అడుగులు
- మరోసారి అమెరికాకు వెళుతున్న పాక్ ఆర్మీ చీఫ్

-2లో..



## ఇక్కడ పోటీ చేస్తున్నది బీటెక్ రవి భార్య కాదు.. పరోక్షంగా చంద్రబాబే పోటీ చేస్తున్నారు



- రణరంగంగా మారిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక
- టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య లతారెడ్డి
- పులివెందుల వైసీపీ కుటుంబానికి అడ్డా అన్న కేతిరెడ్డి

పెన్ పవర్ డెస్క్:జడ్పీటీసీ ఉప ఎన్నిక నేపథ్యంలో పులివెందుల రణరంగంగా మారింది. ఎన్నిక జరుగుతున్న ఒకే ఒక్క జడ్పీటీసీ స్థానంలో 11 మంది పోటీ చేస్తున్నారు. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య మారెడ్డి లతారెడ్డి, వైసీపీ అభ్యర్థిగా తుమ్మల హేమంత్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి మొయిళ్ల శివకళ్యాణ్ రెడ్డి బరిలోకి దిగారు.

పులివెందుల వైఎస్ కుటుంబానికి కంచుకోట కావడంతో వైసీపీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు ప్రచార రంగంలోకి దిగారు. వైసీపీ గెలుపు కోసం తమవంతు ప్రయత్నం చేస్తున్నారు.

ఈ క్రమంలో ధర్మవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఈరోజు పులివెందులలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ... జడ్పీటీసీ ఎన్నికను తాము అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని తెలిపారు. పులివెందుల వైఎస్ కుటుంబానికి అడ్డా అని... ఆ నమ్మకాన్ని మరోసారి నిలబెట్టేందుకే తాను ఇక్కడకు ప్రచారం కోసం వచ్చానని చెప్పారు.

ఇక్కడ పోటీ చేస్తున్నది బీటెక్ రవి భార్య లతారెడ్డి కాదని...

-2లో..

## ఉప రాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ




- సెప్టెంబర్ 9న ఎన్నికలు, అదే రోజు ఓట్ల లెక్కింపు
- నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 తుది గడువు
- 25న నామినేషన్ల ఉపసంహరణ

పెన్ పవర్ డెస్క్:ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9న ఎన్నికలు నిర్వహించనున్నట్టు చెబుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ రోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 21న చివరి తేదీగా ప్రకటించింది. 22న నామినేషన్ల పరిశీలన,

-2లో..

## చేనేత కళాకారుల ఆదాయం రెట్టింపు చేస్తా



మంగళగిరిలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

చేనేత కార్మికులు కాదు, కళాకారులంటూ మంత్రి లోకేష్ ప్రశంస

యువగళంలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:చేనేత కార్మికులను కేవలం కార్మికులుగా కాకుండా, అద్భుతమైన డిజైన్లు సృష్టించే కళాకారులుగా గౌరవిస్తానని, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే తన లక్ష్యమని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం తన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. గురువారం నాడు మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా

-2లో..

## జమ్మూ కశ్మీర్‌లో ఘోర ప్రమాదం.. లోయలో పడ్డ సీఆర్పీఎఫ్ వాహనం..

జమ్మూకశ్మీర్‌లోని ఉధంపూర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

లోయలో పడిపోయిన సీఆర్పీఎఫ్ జవాన్ల వాహనం

ఘటనా స్థలంలోనే ముగ్గురు జవాన్ల మృతి

మరో 10 మందికి తీవ్ర గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం

రంగంలోకి దిగిన ఆర్మీ హెలికాప్టర్లు, కొనసాగుతున్న సహాయక చర్యలు



-2లో..

# నేతన్నందరికీ శుభాకాంక్షలు

**జాతీయ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన వైయస్ జగన్**



**పెన్ పవర్ డెస్క్:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలందరికీ వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ గారి చేతుల మీదుగా సంత్ కబీర్ అవార్డు అందుకుంటున్న లక్క శ్రీనివాసులు (తిరుపతి), నేషనల్ హ్యాండ్‌లూమ్ అవార్డులు అందుకుంటున్న కర్నాటి మురళి (చీరాల), జుజరె నాగరాజు (పొందూరు)లకు అభినందనలు తెలుపుతూ వైయస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

నేతన్నల జీవితాలు బాగుపడాలన్న ఉద్దేశంతో మా ప్రభుత్వ హయాంలో వారికి ప్రతి అడుగులోనూ అండగా నిలిచాం. మేనిఫెస్టోలో చెప్పినట్టుగా 'వైయస్ఆర్ నేతన్న నేస్తం పథకం– ద్వారా ప్రతి ఏటా రూ.24,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ చేశాం. వైయస్ఆర్ నేతన్న నేస్తం కింద రూ.969.77 కోట్లు, నేతన్నల పింఛన్ కోసం రూ.1,396.45 కోట్లు, ఆప్కోకు పాత బకాయిలు రూ.468.84 కోట్లు చెల్లించాం. అంతేకాదు వివిధ పథకాల ద్వారా నేతన్నలకు రూ.3,706.16 కోట్లు సాయం చేశాం. ఇది ఒక రికార్డు.

**నేతన్నలకు ఉచిత విద్యుత్, పవర్ లూమ్స్ కు రాయితీపై విద్యుత్ అందించాం.**

చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించి నేతన్నల ఆదాయం పెంచేందుకు ప్రముఖ ఈ–కామర్స్ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. ఇలా ప్రతి అడుగులోనూ చేనేతలకు అండగా నిలిచాం.

ఈ ప్రభుత్వం చేనేతలకు నడుస్తున్న పథకాలను ఆపేసి ఇచ్చిన హామీలను పూర్తిగా గాలికి వదిలేసింది.

జీఎస్టీ రీయింబర్స్ చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు అమలు చేయలేదు. దీన్ని అమలు చేయాలంటే దాదాపు రూ.250 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని నేతన్నలు చెబుతున్నారు. రెండు బడ్జెట్‌లలో పెట్టింది సున్నా.

పవర్‌లూమ్‌లకు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్‌లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అన్నారు. 14 నెలలు గడిచినా అమలు చేయలేదు.

కరెంటు సబ్సిడీ ఇవ్వలేదు, కానీ కరెంటు ఛార్జీలు అమాంతంగా పెంచారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు రూ.19వేల కోట్ల మేర కరెంటు షాక్ ఇచ్చారు. మరి ఈ ప్రభుత్వం చేనేతలను ఏ రకంగా ఆదుకున్నట్లు?

పత్రికల్లో ప్రకటనలు తప్ప ఏమీ కనిపించడం లేదు. అన్ని వర్గాల మాదిరిగానే చంద్రబాబు చేనేతలను వంచించారు, మోసం చేశారు.

# ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరు?..

# ఫైనల్ చేసే బాధ్యత ఆ ఇద్దరిదే!

**ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై ఎన్డీయే కూటమి కీలక నిర్ణయం**

**అభ్యర్థిని ఖరారు చేసే పూర్తి బాధ్యత ప్రధాని మోదీ, జేపీ నడ్డాలకు అప్పగింత**

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన భేటీలో ఏకగ్రీవ తీర్మానం**

**ఆరోగ్య కారణాలతో జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన పదవి**

**సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక, అదే రోజు ఓట్ల లెక్కింపు**

**ఎన్డీయే అభ్యర్థికే విజయావకాశాలు.. ఇప్పటికే మిత్రపక్షాల సంపూర్ణ మద్దతు**



**పెన్ పవర్ డెస్క్:** ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) కీలక నిర్ణయం తీసుకుంది. తమ కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసే పూర్తి అధికారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు అప్పగిస్తూ గురువారం నాడు ఏకగ్రీవంగా తీర్మానించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ల సమావేశం జరిగింది. ఈ భేటీకి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాజ్యసభాపక్ష నేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా సహా పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వివరాలను మీడియాకు వెల్లడించారు. "రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్ని మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిని నిర్ణయించే బాధ్యతను ప్రధాని మోదీ, జేపీ నడ్డాలకు అప్పగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించాం. వారు తీసుకునే నిర్ణయానికి ఎన్డీయేలోని భాగస్వామ్య పక్షాలన్నీ కట్టుబడి ఉంటాయి," అని ఆయన స్పష్టం చేశారు.

ఆరోగ్య కారణాలను చూపుతూ జగ్‌దీప్ ధన్‌ఖడ్ జులై 21న అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంతో ఉపరాష్ట్రపతి స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. "ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, వైద్యుల సలహా మేరకు నేను భారత ఉపరాష్ట్రపతి పదవికి తక్షణమే రాజీనామా చేస్తున్నాను," అని తన రాజీనామా లేఖలో ధన్‌ఖడ్ పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసింది. గురువారం నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఆగస్టు 21 నామినేషన్లకు చివరి తేదీ కాగా, సెప్టెంబర్ 9న పోలింగ్, ఓట్ల లెక్కింపు జరగనుంది. పార్లమెంట్ ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీయేకు స్పష్టమైన మెజారిటీ ఉన్నందున, కూటమి బలపరిచిన అభ్యర్థి విజయం లాంఛనమే కానుంది. జేడీ(యూ), శివసేన, అప్నా దళ్ సహా పలు మిత్రపక్షాలు ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికలో బీజేపీకి బేషరతు మద్దతు ప్రకటించాయి.

# నేతన్నల సంక్షేమానికి మంత్రి నారా లోకేశ్ కృషి అభినందనీయం

- మొదటి పేజీ తరువాయి

దీనివల్ల ప్రభుత్వంపై ఏటా రూ.190 కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు.

**జీఎస్టీ రీయింబర్స్‌మెంట్**

చేనేత ఉత్పత్తులపై విధిస్తున్న 5 శాతం జీఎస్టీని ప్రభుత్వమే రీయింబర్స్ చేస్తుందని, దీనికోసం ఏటా రూ.15 కోట్లు కేటాయిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. రూ.5 కోట్లతో పొదుపు నిధి (థ్రిఫ్ట్ ఫండ్) ఏర్పాటు చేసి 5,386 మంది కళాకారులకు ప్రయోజనం కల్పిస్తామన్నారు. చేనేత హక్కుల కోసం పోరాడిన యోధుడు ప్రగడ కోటయ్య జయంతిని ఇకపై అధికారికంగా నిర్వహిస్తామని, విజయవాడ–గుంటూరు జాతీయ రహదారిపై ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

**బీసీలకు అండగా ఉంటాం**

బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. నాయి బ్రాహ్మణుల సెలూన్లకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని, దీని ద్వారా 40 వేల కుటుంబాలకు మేలు జరుగుతుందని ప్రకటించారు. త్వరలోనే 'ఆదరణ–3' పథకాన్ని ప్రారంభిస్తామని, గీత కార్మికులకు, వడ్డెరలకు, మత్స్యకారులకు, యాదవులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వారి బెదిరింపులకు లొంగకుండా కూటమికి అండగా నిలిచిన బీసీల సంక్షేమానికి తన చివరి శ్వాస వరకు పనిచేస్తానని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# చేనేత కళాకారుల ఆదాయం రెట్టింపు చేస్తా

- మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, మగ్గాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ, "దారానికి రంగు వేయడం నుంచి చీర నేసే వరకు నేతన్నలు పడే కష్టం నేను ప్రత్యక్షంగా చూశాను. అందుకే వారిని చేనేత కళాకారులుగా పిలుస్తున్నాను" అని అన్నారు. 2019 ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, మంగళగిరి ప్రజలు తనను సొంత కుటుంబ సభ్యుడిలా ఆదరించారని గుర్తుచేసుకున్నారు. ఆ ఓటమి తనలో కసి పెంచిందని, ఐదేళ్లు ప్రజలకు అండగా నియోజకవర్గంలోనే పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చేనేతలను ప్రోత్సహించడానికి 873 రాట్నాలను ఉచితంగా అందించామని, కరోనా కష్టకాలంలోనూ అండగా నిలిచామని లోకేశ్ వివరించారు. వీవర్ శాల ఏర్పాటు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం వంటి చర్యల ద్వారా ఇప్పటికే చేనేతల ఆదాయం 30 శాతం పెరిగిందని, అయితే వారి ఆదాయం రెట్టింపు అయ్యేవరకు తాను సంతృప్తి చెందనని అన్నారు. స్వర్ణకారుల సంక్షేమం కోసం కూడా ప్రత్యేక సంఘం ఏర్పాటుచేసి ఆరోగ్య బీమా, ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు.

యువగళం పాదయాత్రలో చేనేతలను దత్తత తీసుకుంటానని చెప్పిన మాటను కొందరు ఎగతాళి చేశారని, కానీ చేనేత రంగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఆ నిర్ణయం తీసుకున్నానని లోకేశ్ ఉద్ఘాటించారు. తన కుటుంబం మంగళగిరి చేనేత వస్త్రాలనే వినియోగిస్తుందని, జాతీయ నేతలను కలిసినప్పుడు మంగళగిరి శాలువాలనే బహూకరిస్తానని చెప్పారు.

యువగళంలో చేనేతలకు ఇచ్చిన హామీలైన థ్రిఫ్ట్ ఫండ్ పునరుద్ధరణ, చేనేత భరోసా కింద రూ.25వేల ఆర్థిక సాయం, స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు వంటి హామీలను సీఎం చంద్రబాబు సహకారంతో నెరవేర్చామని లోకేశ్ ప్రకటించారు. ముఖ్యమంత్రి సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలో సుమారు 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని లోకేష్ వివరించారు. 31 కమ్యూనిటీ హాళ్లు, మోడల్ లైబ్రరీ, నాలుగు లేన్ల రహదారి, 100 పడకల ఆసుపత్రి, భూగర్భ డ్రైనేజ్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, ఎయిమ్స్ అభివృద్ధి వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకమ్మ, చిల్లపల్లి శ్రీనివాసరావు వంటి వారికి రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చి తగిన గుర్తింపు కల్పించామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి ఎస్. సవిత, సుచిత్ర ఎల్లా, పంచుమర్తి అనూరాధ, తమ్మిశెట్టి జానకీదేవి, పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా-భారత్ మధ్య పెరిగిన గ్యాప్...

# అవకాశాన్ని అనుకూలంగా మలుచుకునే దిశగా పాకిస్థాన్

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్థాన్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. అదనపు సుంకాలతో భారత్ ను ఇబ్బంది పెట్టే ప్రయత్నాన్ని ఆయన చేస్తున్నారు. మరోవైపు, ఆపరేషన్ సిందూర్ తర్వాత గత జూన్ లో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ అమెరికాకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా వైట్ హౌస్ లో మునీర్ కు గౌరవ మర్యాదలు లభించాయి. ఆ పర్యటన సందర్భంగా ట్రంప్ కు నోబెల్ శాంతి బహుమతికి మునీర్ మద్దతు ప్రకటించారు. తాజాగా మునీర్ మరోసారి అమెరికా వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్న ఇండియాపై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. తొలుత సుంకాలను 25 శాతం పెంచిన ట్రంప్... భారత్ తన దారిలోకి రాకపోయేసరికి జరిమానాగా సుంకాలను మరో 25 శాతం పెంచారు. ఇదే సమయంలో పాకిస్థాన్ పై స్వల్ప సుంకాలను విధించారు.

ఈ క్రమంలో అమెరికాతో భారత్ కు గ్యాప్ కొంత పెరిగింది. తమకు తమ దేశ ప్రయోజనాలే ప్రధానమని భారత్ స్పష్టం చేసింది. ట్రంప్ వ్యవహారశైలిపై భారత్ లో తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. ట్రంప్ పార్టీకి చెందిన కొందరు నేతలు కూడా ఆయన తీరును తప్పుబడుతున్నారు. నమ్మకమైన మిత్రదేశం భారత్ తో కయ్యం వద్దని హితవు పలుకుతున్నారు. మరోవైపు, ఇదే సమయంలో... అమెరికాతో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి పాక్ ప్రయత్నిస్తోంది. భారత్, అమెరికా మధ్య కొంత మేర బలహీనపడ్డ బంధాన్ని తనకు అనుకూలంగా మలుచుకునేందుకు కార్యాచరణ మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే జనరల్ మునీర్ మరోసారి అమెరికాకు వెళ్తున్నారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

- మొదటి పేజి తరువాయి

25న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటుందని ఈసీ పేర్కొంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ జులై 21న ఆరోగ్య కారణాలతో ఆకస్మికంగా రాజీనామా చేయడంతో ఈ పదవి ఖాళీ అయింది. ఆయన పదవీకాలం వాస్తవానికి ఆగస్టు 2027 వరకు ఉంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం మధ్యంతర ఎన్నికల ద్వారా ఎన్నికైన వ్యక్తికి పూర్తి ఐదేళ్ల పదవీకాలం ఉంటుంది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం పార్లమెంటులోని ఉభయ సభల (లోక్‌సభ, రాజ్యసభ) సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతుంది. ఈ ఎన్నికలో ఎంపీలందరూ (ఎన్నికైనవారు, నామినేటైనవారు) పాల్గొంటారు. సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు పద్ధతి ద్వారా ఈ ఎన్నికలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతాయి.

# చంద్రబాబును ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని

- మొదటి పేజి తరువాయి

జగన్ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి గతి పడుతుందో మీరే ఆలోచించుకోవాలని హెచ్చరించారు.

పులివెందులలో జరిగిన దాడి గురించి పోలీసులకు ముందే తెలుసని పేర్ని నాని ఆరోపించారు. సినిమా స్క్రిప్ట్ మాదిరి మొత్తం వ్యవహారం పక్కా ప్రణాళిక ప్రకారమే జరిగిందని అన్నారు. పులివెందులలో గెలిచామని తమ వాపును చూపించుకునే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఒక్క కేసు లేనివారిపై కూడా బైండోవర్లు పెట్టారని మండిపడ్డారు. ఎన్నికల చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని అన్నారు. జనాలను భయభ్రాంతులకు గురిచేసి గెలిచామని జబ్బలు చరుచుకోవద్దని వ్యాఖ్యానించారు. ఎన్నికల కమిషనర్ మౌనంగా ఉంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషనర్ ను కోరామని చెప్పారు.

# విజయవాడలో రూ.25 లక్షలు లంచం తీసుకుంటూ

# ఏసీబీకి చిక్కిన గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్‌సీ

**విజయవాడలో ఏసీబీకి చిక్కిన గిరిజన సంక్షేమ ఈఎన్‌సీ అబ్బువరపు శ్రీనివాస్**

**లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు**

**ఏకలవ్య స్కూళ్ల బిల్లుల కోసం రూ. 25 లక్షలు డిమాండ్**

**కాంట్రాక్టర్ నుంచి నగదు స్వీకరిస్తుండగా అరెస్ట్**

**భారీ అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్న ఏసీబీ**

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖలో ఓ ఉన్నత స్థాయి అధికారి అవినీతి బాగోతం బయటపడింది. ఆ శాఖ ఇంజనీర్–ఇన్–చీఫ్ (ఈఎన్‌సీ) అబ్బువరపు శ్రీనివాస్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు విజయవాడలో అరెస్ట్ చేశారు. ఓ కాంట్రాక్టర్ నుంచి రూ. 25 లక్షల లంచం తీసుకుంటుండగా ఆయన రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం సంచలనం సృష్టించింది.

వివరాల్లోకి వెళితే... రాష్ట్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన నిర్మాణ పనుల బిల్లులను మంజూరు చేసేందుకు కాంట్రాక్టర్ కృష్ణంరాజు నుంచి ఈఎన్‌సీ శ్రీనివాస్ లంచం డిమాండ్ చేశారు. బిల్లుల చెల్లింపు కోసం మొత్తం రూ. 50 లక్షలు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా గుత్తేదారు ఇప్పటికే రూ. 25 లక్షలు చెల్లించారు.

అయితే, మిగిలిన రూ. 25 లక్షల కోసం శ్రీనివాస్ తీవ్రంగా ఒత్తిడి చేయడంతో, వేధింపులు తట్టుకోలేక కాంట్రాక్టర్ కృష్ణంరాజు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు. ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం గురువారం నాడు శ్రీనివాస్ రూ. 25 లక్షల నగదును స్వీకరిస్తున్న సమయంలో అధికారులు ఆయన్ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వంలోని కీలకమైన శాఖలో ఇంజనీర్–ఇన్–చీఫ్ స్థాయి అధికారి లంచం కేసులో పట్టుబడటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# జమ్మూ కశ్మీర్‌లో ఘోర ప్రమాదం..

# లోయలో పడ్డ సీఆర్పీఎఫ్ వాహనం..

**పెన్ పవర్ డెస్క్:**జమ్మూ కశ్మీర్‌లో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం లోతైన లోయలో పడిపోవడంతో ముగ్గురు జవాన్లు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ దుర్ఘటనలో మరో 10 మంది జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు.

వివరాల్లోకి వెళ్తే.. ఉధంపుర్ జిల్లాలోని బసంత్‌గఢ్ ప్రాంతంలో ఈ విషాదం జరిగింది. కొండ ప్రాంతంలోని ఒక ప్రదేశానికి వెళ్తుండగా, మలుపు వద్ద డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో వాహనం రోడ్డుపై నుంచి జారి పక్కనే ఉన్న లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురు జవాన్లు దుర్మరణం పాలయ్యారని అధికారులు ధ్రువీకరించారు.

ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే స్థానిక అధికారులు, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడిన వారిని వెంటనే ప్రమాద స్థలం నుంచి బయటకు తీశారు. గాయపడిన 10 మందిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన చికిత్స కోసం వారిని ఆసుపత్రికి తరలించారు. ఉధంపుర్ డిప్యూటీ కమిషనర్ అభ్యర్థన మేరకు, తీవ్రంగా గాయపడిన వారిని తరలించేందుకు ఆర్మీ హెలికాప్టర్లను రంగంలోకి దించారు.

ఈ ఘటనపై స్థానిక ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "బసంత్‌గఢ్ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ వాహనం ప్రమాదానికి గురైన వార్త కలచివేసింది. డిప్యూటీ కమిషనర్ సలోని రాయ్‌తో మాట్లాడాను. ఆమె స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. సహాయక చర్యలు తక్షణమే ప్రారంభమయ్యాయి. స్థానికులు కూడా స్వచ్ఛందంగా సాయం చేస్తున్నారు" అని ఆయన పేర్కొన్నారు.

జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్, రాజౌరి, రాంబన్, ఉధంపుర్ వంటి కొండ ప్రాంతపు జిల్లాల్లో ప్రమాదకరమైన రహదారులు, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వంటి కారణాలతో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ విభాగం అధికారులు తెలిపారు. ప్రాణాంతకమైన ప్రమాదాలను నివారించేందుకు ఈ జిల్లాల్లో ప్రత్యేక ట్రాఫిక్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు.

# ఇక్కడ పోటీ చేస్తున్నది

# బీటెక్ రవి భార్య కాదు..

# పరోక్షంగా చంద్రబాబే పోటీ చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

పరోక్షంగా సీఎం చంద్రబాబే పోటీ చేస్తున్నారని కేతిరెడ్డి అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కుప్పంలో అనేక స్థానాల్లో తమ పార్టీ గెలుపొందిందని గుర్తు చేశారు. పులివెందులను ఎవరు ఎంత అభివృద్ధి చేశారో ప్రజలందరికీ తెలుసని అన్నారు.

# ఈసీ చేతిలో

# ప్రజాస్వామ్యం ఖూనీ...

# మోదీ కోసమే!

- మొదటి పేజి తరువాయి

ఈసీ కుమ్మక్కై ఎన్నికల ప్రక్రియను పూర్తిగా తారుమారు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ధ్వజమెత్తారు.

ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితా విశ్వసనీయతపై ఆయన తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. "అసలు ఓటర్ల జాబితా కచ్చితంగా ఉందా? సరైన వ్యక్తులు ఓటు వేయగలుగుతున్నారా? ప్రజల్లో తీవ్రమైన అనుమానాలు ఉన్నాయి, వాటికి బలమైన కారణాలు కూడా ఉన్నాయి" అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల వ్యవధిలో ఏకంగా కోటి మంది కొత్త ఓటర్లు ఎలా పెరిగారని ఆయన ప్రశ్నించారు. "లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మేము ఘన విజయం సాధించాం. కానీ కొన్ని నెలల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తుడిచిపెట్టుకుపోయాం. ఈ మధ్యలో కోటి మంది కొత్త ఓటర్లు పుట్టుకొచ్చారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఈసీని కోరినా వారి నుంచి సమాధానం లేదు" అని ఆయన పేర్కొన్నారు.

అంతేకాకుండా, హర్యానా, మధ్యప్రదేశ్‌లలో ఒపీనియన్ పోల్స్‌కు, తమ అంతర్గత సర్వేలకు, వాస్తవ ఫలితాలకు మధ్య భారీ వ్యత్యాసం ఉందని, ఫలితాలను ముందుగానే నిర్దేశించినట్లుగా ఉందని రాహుల్ ఆరోపించారు. మహారాష్ట్రలో పోలింగ్ కేంద్రాల వద్ద పెద్దగా క్యూలు లేనప్పటికీ, సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ శాతం అమాంతం పెరిగిపోవడం వెనుక ఆంతర్యమేమిటని నిలదీశారు.

విశ్లేషణ కోసం ఓటర్ల జాబితా సాఫ్ట్ కాపీలను ఈసీ ఉద్దేశపూర్వకంగా నిరాకరిస్తోందని, సీసీటీవీ ఫుటేజ్‌ను ధ్వంసం చేస్తోందని రాహుల్ ఆరోపించారు. "ప్రధాని మోదీ కేవలం 25 సీట్ల మెజారిటీతో ఉన్న ప్రధాని. ఆయన అధికారంలో కొనసాగాలంటే 25 సీట్లను దొంగిలిస్తే సరిపోతుంది. అందుకే ఎన్నికల సంఘం నిజాలను కప్పిపుచ్చుతోంది" అని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.కోటి విరాళం



**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 7 :** శ్రీ వేంకటేశ్వర ప్రాణదానం ట్రస్టుకు గురువారం రూ.కోటి విరాళంగా అందింది. రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి దాత సికెపిసి ప్రాపర్టీస్ ఎండి శ్రీ చిరాగ్ పురుషోత్తం ఈ మేరకు విరాళం డిడిని టిటిడి చైర్మన్ బీ.ఆర్ నాయుడుకు అందజేశారు. తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎందరో పేద రోగులకు శ్రీ వెంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్యాన్ని అందిస్తున్న టిటిడి ఔదార్యాన్ని దాత కొనియాడారు. గుండె, మూత్రపిండాలు, మెదడు మొదలైన ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న అనేకమంది పేదలకు ఉచిత సేవలందిస్తున్న ఇలాంటి గొప్ప ట్రస్ట్‌కు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రూ. కోటి విరాళం అందజేసినందుకు దాతను టీటీడీ చైర్మన్ అభినందించారు.

# పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా



## పూర్ణాహుతితో తిరుమలలో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు








**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 7 :** తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రావణమాసంలో ప్రతి ఏటా మూడు రోజుల పాటు నిర్వహించబడే పవిత్రోత్సవాలు గురువారంనాడు పవిత్ర పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. తొలి రెండురోజుల్లాగానే గురువారం ఉదయం కూడా యాగశాలలో ఋత్వికులు హెూమాల ను నిర్వహించారు. తరువాత ఉదయం 9 నుండి 11 గంటల నడుమ ఉత్సవమూర్తులకు వరుసగా గోక్షీరము, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపుతో అభిషేకించి చివరగా చందన పూతను పూశారు. ధూపదీప హారతులు నివేదించారు. దీనితో స్నపన తిరుమంజన కార్యక్రమం శాస్త్రోక్తంగా ముగిసింది. కాగా గురువారం మధ్యాహ్నం 1 గంటకు విశేష సమర్పణ, 4 గంటలకు ఉత్సవమూర్తుల ఊరేగింపు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఇక రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీమలయప్పస్వామివారు శ్రీదేవి, భూదేవిలతో కూడి విమాన ప్రదక్షిణంగా వెళ్ళి ఆలయ ప్రవేశం చేయడంతో పవిత్రోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ శ్యామల రావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ, తదితర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# పి-4 విధానాన్ని అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలి

### – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి – పి4,బంగారు కుటుంబాల దత్తత, కార్యదర్శి కావేటి విజయానంద్ వీసీ



**వైయస్సార్ కడప పెన్ పవర్ ఆగస్టు 7 :** జిల్లాలో పీ-4 పథకానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్,దత్తత ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు జేసి అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి4 పాలసీ,గ్రామ సభలు అసెస్మెంట్ సర్వేలు, వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు. పి4 బంగారు కుటుంబాల దత్తత, మండలాల దత్తత,గ్రామాల దత్తత,ఆర్థిక అవసరాలు తీర్చే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు.ఆగస్టు 15 తేదీ నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు గుర్తించడానికి లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికీ 10.10 లక్షల బంగారు కుటుంబాలు, మార్గదర్శులను 1.12 లక్షలు గుర్తించి 67% పూర్తయిందని ఈ సందర్భంగా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. మిగిలి ఉన్న లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఎన్టీఆర్ బరోసా పెన్షన్, రెవెన్యూ సేవలు,వైద్య సేవలు,దేవాలయాలు సేవలు వంటి ప్రభుత్వ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.జిల్లాలలో పారిశ్రామిక అభివృద్ధి కి అవరోధాలు రాకుండా అందుకు సంబంధించిన ఎన్ఓసిలు,ఇతర రెవెన్యూ అంశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. యూరియా పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

వీసి అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....జిల్లాలో గ్రామసభల ద్వారా నిర్వహిస్తున్న అసెస్మెంట్ సర్వే త్వరతగతిన పూర్తి అవ్వాలన్నారు. డాక్యుమెంట్సు అప్లోడ్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, పి4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో యూరియా లో పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

అర్హులైన ప్రతి రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పతక నగదు జమ కావాలని ఈ అంశంలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో విశ్వేశ్వర నాయుడు,సీపీవో హజరతయ్య,పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, వ్యవసాయశాఖ జేడీ చంద్రబాబు, డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడు కొండలు,పర్యాటక శాఖ అధికారి సురేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చేనేత సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




### చేనేతకు పూర్వవైభవం : ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి

**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 07 :** చేనేత సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గురువారం ఉదయం ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి చేనేత జాతీయ సంపదగా కొనసాగుతోందని, చేనేత అద్భుతమైన కళ అని, చేనేత కళాకారులు అందమైన డిజైన్లతో, రంగు రంగుల వస్త్రాలను సృష్టించి తరతరాలుగా అందిస్తున్నారని ప్రశంసించారు.. దీని వెనుక కష్టం ఎంతో ఉందని, అయినా కూడా ఈ వృత్తిలో కొనసాగడం అభినందనీయం అని కలెక్టర్ తెలిపారు. టెక్స్టైల్ పార్క్స్ కొరకు గుర్తించిన 77 ఎకరాల్లో ప్రత్యేకంగా చేనేత సంక్షేమం కోసం 22 ఎకరాలను కేటాయించి, డిపిఆర్ సిద్ధం చేయడం చేయడం జరిగిందన్నారు..ఇందులో రూ.6 కోట్లతో ఏపీఐఐసి ఆధ్వర్యంలో రోడ్లు తరువాయి 4లో..

# ఈ ఫుడ్ సేఫ్టీనేనా...

### ఏపీ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ వీర పాండియన్








**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 7 :** ఆగస్టు ఏడవ తారీకు ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ శ్రీ వీర పాండియన్ ఐఏఎస్ గారి మరియు లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ గారి ఆదేశాల మేరకు తిరుపతి పరిధిలోని హెూటల్స్ రెస్టారెంట్ బార్లపై జాయింట్ ఫుడ్ కంట్రోలర్ మరియు లీగల్ మెట్రోలో డిప్యూటీ కంట్రోలర్ గార్ల ఆధ్వర్యంలో 18 బృందాలు ఏర్పాటు చేసి సుమారు 36 వివిధ రకాల హెూటల్స్ రెస్టారెంట్స్ ఎందుకు తనిఖీలు చేయడమైనది. ఇందున సుమారు 35 వివిధ ఆహార పదార్థాలను నమూనాలుగా సేకరించి పరీక్ష నిమిత్తం లేబరేటరీకి పంపడమైనది పరిశుభ్రత పాటించని పలు రెస్టారెంట్లు హెూటళ్లకు ఫుడ్ సేఫ్టీ చట్టం 2006 ప్రకారం నోటీసులు జారీ చేయడమైనది నిల్వ ఉంచిన పాడైన సుమారు 26 కేజీల ఆహార పదార్థాలను ధ్వంశం చేయడం అయినది అలాగే నాలుగు కేసులు నమోదు చేయడమైనది ఆహార నమూనాలను పరీక్ష ఫలితాలు వచ్చిన వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టబడును పలు రెస్టారెంట్ హెూటల్ యందు సుమారు 14 ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేయబడ్డాయి ఈ దాడులలో వివిధ జిల్లాల నుండి ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహార భద్రత మరియు కల్తీ నియంత్రణ అధికారులు లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని జాయింట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీఎన్పూర్ణ చంద్ర రావు తెలిపారు.

# నేటి నుండి మనో బంద్ బంధు స్పెషల్ డ్రైవ్...

### రామకృష్ణమరాజు భూపతి./కృష్ణారెడ్డి



**కడప పెన్ పవర్ ఆగస్టు 7 :** అనంతపురం నుండి మనో బంధు స్పెషల్ డ్రైవ్ చేపడతామని రాయలసీమ కోఆర్డినేటర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి విజయవాడలో మాట్లాడుతూ ఇప్పటివరకు 250 మానసిక రోగులను గుర్తించి వారికి సేవలు అందించి వారిని వారి కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగినది.. అదేవిధంగా ఆగస్టు నెలలో జరిగే రహదారులపై మానసిక రోగులను గుర్తించి వారిని ఒక నెలపాటు హాస్పిటల్ నందు ఉంచి మంచి ఆహారము, ఔషధము, అందించిన యెడల తిరిగి ఆరోగ్యవంతులుగా మన సమాజంలో నిలబడతారని, అందులో భాగంగా రాయలసీమలో మొదట అనంతపురంలో స్పెషల్ డ్రైవ్ చేయబోతున్నట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కన్వీనర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

### బంగారు కుటుంబాల దత్తతపై

# రెండు రోజుల్లో నీడ్ అసెస్మెంట్ సర్వే

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**అమరావతి పెన్ పవర్, ఆగష్టు7 :** బంగారు కుటుంబాలను మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యమని ఈవిషయంలో ఎవరినీ బలవంతం చేయవద్దని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు.బంగారు కుటుంబాల అవసరాలకు సంబంధించిన నీడ్ అసెస్మెంట్ సర్వేను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్,అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు,ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు,జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికలు,జిల్లాల్లో పిపిపి విధానంలో ప్రాజెక్టులు తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఆగష్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోవాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 10 లక్షల 10వేల బంగారు కుటుంబాలను లక్షా 12వేల మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు.బంగారు కుటుంబాలకు సంబంధించిన అవసరాలను దత్తత తీసుకున్న మార్గదర్శులు ద్వారా కల్పించేందుకు నిర్దేశించిన నీడ్ అసస్మెంట్ సర్వే ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని సిఎస్ విజయానంద్ జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు.స్వర్ణ ఆంధ్ర పి-4 కు సంబంధించి ఇప్పటికే సియం స్థాయిలో అందరు ప్రజాప్రతిధులు,అధికారులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని కావున దీనిపై ఎలాంటి సందేహాలకు అవకాశం లేదని అన్నారు.అంతేగాక పి-4పై సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా హేండ్ బుక్ ను కూడా రూపొందించి అందరు జిల్లా కలక్టర్లకు షేర్ చేయడం జరిగిందని దానిలోని అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుని ఆప్రకారం ఈకార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ హేండ్ బుక్ ను క్షేత్రస్థాయి అధికారులు,సిబ్బందికి కూడా షేర్ చేయాలని సిఎస్ అన్నారు. అనంతరం జిల్లాల్లో పబ్లిక్ ప్రవేట్ పార్టనర్ షిప్పు ప్రాజెక్టులకు సంబంధించి మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో భూమిని గుర్తించాలని కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.ఈప్రాజెక్టులు ఏర్పాటుకు సంబంధించి బడ్జెట్లో తగిన నిధులు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని కావున దీనిపై కలక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.పట్టణ స్థానిక సంస్థల్లో ఈప్రాజెక్టులు ఏర్పాటుకు తగిన భూమిని గుర్తించి ఆవివరాలను అనే వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 2027-28 నాటికి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఇ పార్కు వంతున 175 నియోజవక్గాల్లో 175 ఎంఎస్ఎంఇ ప్రార్కులు ఏర్పాటుకు సంబంధించి భూసంబంధిత అంశాలు,జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికల గురించి రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ జిల్లాల్లో ఎక్కడెక్కడ భూములు అందుబాటులో ఉన్నాయో వాటిని వెంటనే గుర్తించాలని కలక్టర్లకు సూచించారు.ఇప్పటికే 98 ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటుకు తగిన భూములను కలక్టర్లు గుర్తించగా 54 పార్కులకు శంఖుస్థాపన,ప్రారంభోత్సవాలు కూడా జరిగాయని వివరించారు. ఈసమావేశంలో ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్,దేవాదాయ,ఆర్థిక శాఖల కార్యదర్శి వినయ్ చంద్,ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్,సిఇఓ ఎంఎస్ఎంఇ విశ్వ,ఆర్టీజిఎస్ సిఇఒ ప్రఖర్ జైన్,ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో గదిలో మరిచిపోయిన

## నగదు తిరిగి భక్తురాలికి అప్పగింత...



**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 7 :** తిరుమలలోని ఆదిత్య బిర్లా విశ్రాంతి గృహంలో శ్రీ మధు శాలిని అనే భక్తురాలు గురువారం గదిలో మరిచిపోయిన రూ.39 వేలు, 600 డాలర్లు, యాపిల్ స్మార్ట్ వాచ్, వాలెట్ ను టీటీడీ సిబ్బంది తిరిగి అప్పగించారు.

## దేశ భక్తిని ప్రతిబింబించేలా తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 07 :** దేశ భక్తిని ప్రతిబింబించేలా తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం తన క్యాంప్ కార్యాలయంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల ప్రచార పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 'హర్ ఘర్ తిరంగా' (ప్రతి ఇంటి పై మువ్వన్నెల జండా) కార్యక్రమాలను జిల్లాలో నిర్వహించడం జరుగుతోందన్నారు.. భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబించే విధంగా ఆగష్టు 15 వ తేదీ వరకు గ్రామ పంచాయతీ స్థాయి నుంచి దేశ రాజధాని వరకు నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి భారతీయుడు తమ ఇళ్లలోకి జాతీయ జెండాను తీసుకువచ్చి గర్వంగా ఎగురవేసి వారి లో దేశ భక్తి పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా తిరంగా ప్రదర్శనలు, రంగోలి పోటీలు, తిరంగా రాఖీ తయారీ, వర్క్ షాప్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల వారసులు, వివిధ రంగాల ప్రముఖుల ను ఆహ్వానించి తిరంగా ప్రదర్శనలు నిర్వహించాలని, ఈ ప్రదర్శనలో ద్వాక్రా మహిళల భాగస్వామ్యం చేస్తూ మువ్వన్నెల జండాల ప్రదర్శన, అమ్మకం నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హర్ ఘర్ తిరంగా సెల్ఫీ పాయింట్/బూత్‌లను ఏర్పాటు చేసి, సెల్ఫీ ఫోటోలను www.harghartiranga.comలో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..దేశ భక్తి ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ భక్తి గీతాల పోటీలు, నాటికలు ఏర్పాటు చేయాలని, తిరంగా బైక్, సైకిల్ ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సీఈఓ డా. కె వేణుగోపాల్, జడ్పీ సీఈఓ నాసర రెడ్డి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు పాల్గొన్నారు.

15లోగా మార్గదర్శులను, బంగారు కుటుంబాలకు మ్యాపింగ్

## నీడ్ అసెస్మెంట్ సర్వే వేగవంతం చేయాలి





**నంద్యాల, పెన్ పవర్ ఆగస్టు, 07 :** జిల్లాలో ఆగస్టు 15లోగా మార్గదర్శులను, బంగారు కుటుంబాలకు మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు, కేబినెట్ ఆమోదం పొందిన ప్రాజెక్టులకు భూ కేటాయింపులు, జిల్లా స్థాయి లాజిస్టిక్స్ ప్లానింగ్, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ ప్రాజెక్టులు, అన్నదాత సుఖీభవ పథకానికి ఎన్పీసీఐ యాక్టివేషన్, యూరియా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. నంద్యాల కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటి వరకూ స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ లో భాగంగా నమోదైన బంగారు కుటుంబాలకు త్వరితగతిన మార్గదర్శులను గుర్తించి మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న నీడ్ అసెస్మెంట్ సర్వేను వేగవంతం చేసి నిర్ణీతకాల పరిమితిలోగా పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవగాహనను పెంచి సానుకూల ప్రజా దృక్పథం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు అవసరమైన ప్రాంతాల్లో వినియోగించాలని, యూరియా వినియోగం పై రైతులకు అవగాహన కల్పించాలని, అనవసరంగా యూరియా వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై కూడా రైతులలో అవగాహన కలిగించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ వీసీలో వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ డి.రామునాయక్, సిపిఓ వేణుగోపాల్, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ లలిత, అదనపు మున్సిపల్ కమీషనర్ దాసు, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్లతో సమావేశం, దిశా నిర్దేశం





**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 07 :** ఏపీ సచివాలయంలోని నుంచి స్వర్ణ ఆంధ్ర, పి4 ఫౌండేషన్,సానుకూల ప్రజా అవగాహన & ఆర్ టి జి ఎస్,ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్,175 ఎంఎస్ఎంఇ పార్కులు, ప్రధాన ప్రాజెక్టుల భూ సమస్యలు,జిల్లా స్థాయి లాజిస్టిక్స్ ప్రణాళిక, జిల్లాల్లో పిపిపి ప్రాజెక్టులు ఎన్పిసిఐ యాక్టివేషన్ – అన్నదాత సుఖీభవ,యూరియా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. గురువారం సాయంత్రం కలెక్టర్ బంగ్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లాలో పి4 ఇంప్లిమెంటేషన్, శ్రీకాళహస్తి దేవాలయం, డాక్యుమెంట్ అప్లోడ్ మరియు అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ల నందు పర్యటించి ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి 4 ఇంప్లిమెంటేషన్, డాక్యుమెంట్ అప్లోడ్ 3, 4 రోజులలో పూర్తి చేస్తామన్నారు. శ్రీకాళహస్తి దేవాలయం, అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్లను తనిఖి చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే జిల్లాలోని రైతులకు యూరియా కావాలని, సన్న బియ్యం జిల్లాకు అధిక మొత్తములో అవసర ముందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు, సిపిఓ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఎపిడి శోభన్ బాబు, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ భరత్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ బాలకృష్ణ నాయక్ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైవీయూలో జాతీయ చేనేత దినోత్సవం






**కడప పెన్ పవర్ ఆగస్టు 7 :** యోగివేమన విశ్వవిద్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవం విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ యూనిట్ -9 ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవంలో భాగంగా విభాగ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి నేతన్నల కష్టాలను గుర్తుచేశారు. బ్రిటిష్ కాలంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రాలను ధరించాలని గాంధీజీ పిలుపునిచ్చారని తెలిపారు. 2015 లో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించాలని, నేతన్నలకు గిట్టుబాటు ధర తో పాటు స్వదేశీ వస్త్రాలను ధరించి ఆదరించాలని సూచించిన విషయాన్ని గుర్తుచేశారు.

ఎన్ఎస్ఎస్ యూనిట్-9 వలంటీర్లు సాంప్రదాయ దుస్తులు ధరించి రాంప్ మీద నడిచి చేనేతవర్గాల గొప్పతనాన్ని తెలియ చెప్పారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

## కృష్ణ భగవానుని కథలు అద్భుతమే..

అందులో నీతిని అనుభవించాలి : కృష్ణారెడ్డి సమ్మిరెడ్డి పెన్ పవర్







**కడప పెన్ పవర్ ఆగస్టు 7 :** ఒక బ్రాహ్మణుడు ఒక సంపన్నుని గృహం లో భాగవత ప్రవచనం ఇస్తున్నారు..అదే సమయంలో ఒక దొంగ ఇంట్లోకి ప్రవేశించి, ఒక మూల దాక్కున్నాడు.

భాగవతంలో కృష్ణుడు వేసుకున్న ఆభరణాల వర్ణన జరుగుతోంది. తల్లి యశోద, కృష్ణుడికి ఏమి నగలు వేసి పంపించేదో చెప్తున్నారు. దొంగ చాలా ఉత్సాహంగా వింటున్నాడు. భాగవత ప్రవచనం పూర్తి అయ్యేదాకా ఉండి, బాల కృష్ణుడు కనిపిస్తే నగలు దొంగలిద్దాము అని అనుకున్నాడు. దానికోసం ఆ బ్రాహ్మణుడి వెంట పడ్డాడు. బ్రాహ్మణుడు భయపడి 'నా దగ్గర ఏమీ లేదు ' అని అన్నారు.దొంగ, మీ దెగ్గర ఉన్న డబ్బుకి నేను ఆశ పడటంలేదు. మీరు చెప్పిన, నగలు ధరించిన కృష్ణుడు, ఆవులు దగ్గర ఉండే కృష్ణుడు, ఎక్కడ ఉంటాడో చెప్పండి' అని అన్నాడు. బ్రాహ్మణుడు ఆలోచించి, "బృందావనంలో యమునా నది తీరం దగ్గరకు రోజూ ఇద్దరు పిల్లలు వస్తారు. ఒక పిల్లవాడు నల్ల మబ్బు రంగులో ఉండి , పిల్లన గ్రోవి వాయిస్తూ ఉంటాడు. ఇంకో పిల్లవాడు తెల్లగా ఉంటాడు , తెల్లటి పట్టు వస్త్రము ధరించి ఉంటాడు. ఆ నల్ల మబ్బు ఛాయలో , పిల్లన గ్రోవి వాయిస్తూ ఉండే వాడే, నేను భాగవతంలో చెప్పిన కృష్ణుడు"అని ఆ దొంగ నుండి తప్పించుకోటానికి చెప్పాడు. బ్రాహ్మణుడి మాట నమ్మి బృందావనానికి వెళ్ళాడు ఆ దొంగ .యమునా నది తీరం వద్ద కూర్చుని, ఆ ఇద్దరి పిల్లల రాక కోసం ఎదురు చూశాడు. ఇంతలో పిల్లన గ్రోవి వినిపించింది , ఇద్దరు పిల్లలు వస్తున్నారు.ఆ అందమైన దృశ్యం చూసి చెట్టు దిగి, పిల్లల దగ్గరకు వెళ్ళాడు దొంగ. బాల కృష్ణుడిని చూడగానే, దొంగ మనసులో ఆనందం కలిగి, అతని కళ్ళమ్మట నీళ్లు కారుతూ, 'ఏ తల్లి కన్న బిడ్డో, ఇంత అందంగా ఉన్నాడు ' అని అనుకున్నాడు. ఈ విధంగా దొంగ ఆలోచనలో మంచి మార్పు వచ్చింది. తరువాత చూస్తే, దొంగ భుజం మీద నగలు నిండి ఉన్న ఒక మూట ఉంది. అది తీసుకుని,బ్రాహ్మణుడి దెగ్గరకి వెళ్లి, జరిగింది అంతా చెప్పాడు ఆ దొంగ. ఆనందభాష్పాలతో ఆ బ్రాహ్మణుడు కృష్ణుడిని చూసిన చోటు, తనకు చూపించమని దొంగని అడిగాడు. ఇద్దరూ కలిసి ఆ చోటికి వెళ్ళగానే, దొంగకి కనిపించిన బాల కృష్ణుడు, బ్రాహ్మణుడికి, కనిపించలేదు. అప్పుడు బ్రాహ్మణుడు నిరాశతో కృష్ణుడిని ,నీవు ఒక దొంగని అనుగ్రహించావు , నాకు కూడా దర్శనం ఇవ్వవా?" అని బాధపడ్డాడు. అప్పుడు అపారమైన కరుణ గల కృష్ణ భగవానుడు ఇలా అన్నారు " నీవు భాగవత పురాణమును కేవలము ఒక కథగా చదివావు కానీ ఈ దొంగ నువ్వు చెప్పిన కథని, మాటలని మనస్ఫూర్తిగా నమ్మాడు. అపార నమ్మకం , సమర్పణ శరణాగతి ఉన్న చోటే నేను ఉంటాను." ఇది విన్న ఆ దొంగ కాదు కాదు, శ్రీ కృష్ణుని అనుగ్రహాన్ని పొందిన ఆ మహాత్ముడు చలించిపోయి కన్నీటితో కృష్ణుని కాళ్ళ మీద పడి " హే పరందామా , ఆశ్రిత పారిజాతా , పురుషోత్తమా , నాకు నీ దర్శన భాగ్యం కలగడానికి కారణం ఈ బ్రహ్మణోత్తముడు చెబుతున్న నీ ప్రవచనం వినడమే కదా,కనుక నీవు ఈతనికి కూడా నీ దర్శన భాగ్యాన్ని అనుగ్రహించు తండ్రి " అని వేడుకున్నాడు. అపార కరుణా సముద్రుడైన ఆ శ్రీ కృష్ణుడు ఈ దొంగ మాటలకు , ఆ బ్రాహ్మణుని పరివర్తన కలిగిన భక్తికి మెచ్చి తన దర్శన భాగ్యం కలిగించాడు.

**నీతి :** పురాణాలను చదవడమే కాకుండా, దానిలో ఉన్నవి అనుభవించడం నేర్చుకోవాలి. మనము కూడా మన చిత్తములని ఆ చిత్త చోరునికి సమర్పిద్దాము.

## స్వచ్ఛందంగా పి-4లో బంగారు కుటుంబాల దత్తత

చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్






**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 07 :** పి-4 భాగంగా బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం స్వచ్ఛందంగా జరిగేలాగా చర్యలు తీసుకొని త్వరగా పూర్తి చేయాలని చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ పేర్కొన్నారు. గురువారం చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ విజయవాడ నుండి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్ లో దత్తత కార్యక్రమాలు ఎటువంటి బలవంతం లేకుండా స్వచ్ఛందంగా దత్తత తీసుకునే చర్యలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, ఎమ్మెస్ ఎంఈ పార్కులు, మేజర్ ప్రాజెక్టులకు భూమి ఏర్పాటు, జిల్లాలలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ ప్రాజెక్టులు, అన్నదాత సుఖీభవ, యూరియా సరఫరా మొదలగు విషయాలపై రివ్యూ చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి డా.బి.నవ్య,డిఆర్ఓ వెంకటనారారాయణమ్మ, సిపిఓ హిమప్రభాకర్ రాజు, జడ్పిసిఈఓ నాసర రెడ్డి,అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి, కర్నూలు మున్సిపల్ కామీషనర్ విశ్వనాథ్, డిపిఓ భాస్కర్,జెడ్ ఎం మధుసూదన్ రెడ్డి, అడిషనల్ డిఎం హెచ్ ఓ భాస్కర్, డిఆర్డిఎ పిడి రమణ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, ట్రాన్సకో ఈఈ ఓబులేష్, దేవాదాయ ఏసి సుధాకర్ రెడ్డి, డిఎం మార్కఫెడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**(3వ పేజీ తరువాయి)** మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.. టిడ్కో గృహాల వద్ద ఒక ఎకరాలో వీవర్ శాల ను ఏర్పాటుచే సేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.. చేనేత కార్మికులు స్వయం సహాయక సంఘాలు గా ఏర్పడితేనే చాలా సౌకర్యాలు, లబ్ధి చేకూరనున్నందున సంఘాలుగా ఏర్పడాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 2 వేల 457 మంది చేనేత కుటుంబాలకు ఉచితంగా నెలకు 200 యూనిట్లు అదేవిధంగా మరమగ్గాలు ఉన్న కుటుంబాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఉన్న 3611 చేనేత కార్మికులకు ప్రతి నెల 4 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం ప్రతి నెల రూ. 1.44 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.. సీడిపి పథకం కింద 484 మందికి రూ.78.24 లక్షల విలువగల మగ్గం పరికరాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.. ముద్ర పథకం కింద 166 మందికి ఒకొకరికి 50 వేల రూపాయలు చొప్పున రూ.83 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.. చేనేత వస్త్రాల పై విధిస్తున్న 5 శాతం జిఎస్టీ కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు.. త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద 161 మందికి 2025 సంవత్సరమునకు రూ.18.08 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూలు కొనుగోలు పై 15 శాతం రాయితీ కూడా ఇవ్వడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. ఎమ్మిగనూరు ఎంఎల్ఏ జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ చేనేతకు పూర్వవైభవం తెచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.. ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని దేశ చరిత్రలో చేనేత పురిగా నిలిపిన మహానుభావుడు పద్మశ్రీ మాచాని సోమప్ప అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి చేనేత మగ్గాలు, చేనేత వర్గానికి, చేనేత కళాకారులకు ఒక సొసైటీని ఏర్పాటుచేసి, సొసైటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.. పోగు పోగుని దగ్గరకు చేసి ఒక అగ్గిపెట్టెలో చీరని ఇమిడ్చే విధంగా నేసే సామర్థ్యం ఉన్న మీరు చేనేత కార్మికులు కాదు చేనేత కళాకారులని ఎన్నోసార్లు చెప్పడం జరిగిందన్నారు.. చీర ఎమ్మిగనూరులో నేసి గద్వాల పేర్లేసుకోవడం జరుగుతోందన్నారు. ఈ పరిస్థితిని మార్చి పూర్వ వైభవం తీసుకొని వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 77 ఎకరాలు టెక్స్టైల్ పార్కు కొరకు కేటాయిస్తే, అందులో 22 ఎకరాలు కేవలం చేనేత మగ్గాల కోసం కేటాయించడం జరిగిందన్నారు... ఎమ్మిగనూరులో మగ్గం వేసే 1800 మంది చేనేత కళాకారులు కుటుంబాలకు కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు.. ఈ 1800 మంది కూడా రానున్న రోజుల్లో అతి త్వరలోనే గతంలో లాగానే సొసైటీలు నిర్మించుకోబోతున్నామన్నారు. రాబోయే రోజుల్లో మన సొసైటీల ద్వారా టెక్స్టైల్ పార్కు లో 22 ఎకరాలలో 100 కోట్ల రూపాయలతో పైలట్ ప్రాజెక్టు మొదలు పెట్టబోతున్నామన్నారు....తద్వారా కొత్త మగ్గాలు, ఫ్రేమ్ మగ్గాలు, లేటెస్ట్ మగ్గాలు తెప్పిస్తామన్నారు.. కొత్త ఎక్విప్మెంట్తో, కొత్త రకంగా, కొత్త డిజైన్లతో ఎమ్మిగనూరు బ్రాండ్‌తో మార్కెటింగ్ చేయనున్నామని తెలిపారు. చేనేతలకు బ్రహ్మాండంగా పని కల్పించడమే కాకుండా ఆర్థికంగా కూడా బలోపేతం చేసే విధంగా ఈ టెక్స్టైల్ పార్క్ ఉండబోతుందన్నారు..శివన్న నగర్ లో కట్టిన టిడ్కో ఇళ్లను చేనేత కళాకారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పోతామన్నారు. టిడ్కో ప్రాంగణంలో ఒక్క ఎకరాలో వీవర్ శాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అదే విధంగా కొత్తగా మార్కెటింగ్ కూడా లింకప్ చేసే కార్యక్రమాన్ని కూడా చేయబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మగ్గాలపై విద్యుత్ సబ్సిడీ, జీఎస్టీ మాఫీ వంటి సహాయాలతో చేనేత వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రెండు చేనేత కుటుంబాలకు తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి ?1.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, అంతలోపు ఈ సమస్యను కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లగా ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చెక్కులను కలెక్టర్ గారు అందజేశారన్నారు... అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క కుటుంబానికి రూ.1.5 లక్షల ఆర్థిక సహాయం అందించనుందన్నారు.. ఎమ్మిగనూరులో తాగునీటి సమస్యల పరిష్కారానికి గాజులదిన్నె ప్రాజెక్టు నుండి 24 గంటలు నీరు అందించనున్న టెండర్లు ఆమోదం పూర్తయ్యాయన్నారు. జిల్లాలో ముద్ర రుణాలు కింద చేనేత కార్మికులకు మంజూరు అయిన రూ. 83 లక్షల 50 వేలకు సంబంధించిన మెగా చెక్కును కలెక్టర్, ఎంఎల్ఏ అందచేశారు... అనంతరం 20 మంది సీనియర్ చేనేత కళాకారులకు కలెక్టర్, ఎంఎల్ఏ సన్మానం చేశారు.. ముందుగా అక్కడే ఏర్పాటు చేసిన చేనేత వస్తాలపై ఆర్గానిక్ ప్రింట్‌కు సంబంధించిన స్టాల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, ఎల్ డి ఎం రామచంద్ర రావు, నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజ రావు, ఎమ్మిగనూరు చేనేత సొసైటీ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్

**అనంతపురము, పెన్ పవర్ ఆగస్ట్ 7 :** అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిని అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వజన ఆస్పత్రి సిబ్బంది, వసతులు, మౌలిక సదుపాయాల కొరత ఇతర అంశాలకు చెందిన నివేదిక మూడు రోజుల్లోపు సమర్పించాలని వైద్యాధికారులను అసిస్టెంట్ కలెక్టర్ ఆదేశించారు. గురువారం సర్వజన ఆస్పత్రిలో పలు వార్డులను, బాత్రూమ్ లను, ల్యాబ్, తదితర అంశాలను నిశితంగా పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని అసిస్టెంట్ కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు చికిత్స పొందుతున్న రోగులు వైద్య సేవలు బాగుగా అందుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు, వైద్యాధికారులు జగన్నాథ్, అరుణ, రామ్మోహన్ వారిని పలు విభాగాలలో వసతులను పరిశీలించి మూడు రోజుల్లోపు మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరత, ఏఎన్ఎం తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని అసిస్టెంట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మేడ ఆత్మారాం, సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగలున్నారు తస్మాత్ జాగ్రత్త


ఎస్పీ అశోక్ కుమార్

**కడప పెన్ పవర్ ఆగస్టు 7 :** జిల్లాలో పలు ప్రాంతాలలో దొంగతనాల పాల్పడుతున్న ఇద్దరు అంతర్ జిల్లా దొంగల అరెస్ట్.. తాళాలు వేసిన ఇళ్లు, బంగారు దుకాణాలను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడిన వైనం.. మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలో అధికంగా చోరీలు చేసిన నిందితులు.. వీరి వద్ద నుండి సుమారు అరకేజి బంగారు, 10 కేజీల వెండి ఆభరణాలు, చోరికి గురైన ఒక బైక్ స్వాధీనం.. వీరు ఇద్దరి పై జిల్లాలో పదుల సంఖ్యలో చోరీ కేసులు, ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల నమోదు.. తెలిపిన వైఎస్ఆర్ జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ జాగ్రత్తగా ఉండవలెనని తెలియజేశారు.

# సంతోషకరమైన జీవితం కోసము, మనము బాహ్య వాతావరణము, శాస్త్ర సమ్మతమైన నియమాలపై ఆధారపడకుండా....

డాక్టర్ సునీత హెచ్ఎఫ్ఎన్










భాగ్యనగర్. పెన్ పవర్ ఆగస్టు 7 : మన ఇల్లు, పనిచేసే వాతావరణం సంతోషంగా ఉండాలంటే మనం బాహ్య విషయాలపై ఆధారపడాల్సిందేనా?

వాస్తు: నిర్మాణ శాస్త్రం

ఒక వ్యక్తి వ్యాపారంలో చాలా పురోగతి సాధించి, ఒక పెద్ద నగరంలో, సముద్రతీరాన భూమిని కొనుగోలు చేసుకుని, విలాసవంతమైన ఒక పెద్దఇల్లు నిర్మించాడు. అప్పటికే ఆ స్థలంలో అందమైన ఒక స్విమ్మింగ్ పూల్, పెరట్లో చాలా పాతదైన ఒక మామిడి చెట్టు ఉన్నాయి. అతని భార్యకు మామిడిపండ్లు అంటే చాలా ఇష్టం కాబట్టి, ఆ మామిడి చెట్టు కారణంగానే ఆ స్థలాన్ని కొన్నాడు. కొంత కాలం తర్వాత ఇంటి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న తరుణంలో కొందరు స్నేహితులు వాస్తు నిపుణుడి సలహా తీసుకోమని అతనికి సూచించారు. అతను అలాంటివాటిని నమ్మకపోయినా, తన స్నేహితుల పట్టుదలతో అంగీకరించి, ఆ నగరంలో 30 సంవత్సరాలుగా బాగా ప్రాచుర్యం పొందిన ఒక వాస్తు నిపుణుడిని సంప్రదించాడు. నిర్ణీత రోజున, ఆ వ్యక్తి వాస్తు నిపుణుడిని ఆఫీసు నుండి తన కారులో ఎక్కించుకుని నిర్మాణంలో ఉన్న తన కొత్త ఇల్లు చూపించటానికి తీసుకెళ్లాడు. వెళ్తున్నదారిలో వాళ్లను ఏదైనా కారు ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించినప్పుడల్లా, అతను దారి ఇచ్చేవాడు. వాస్తు నిపుణుడు నవ్వుతూ, "నువ్వు చాలా సురక్షితంగా డ్రైవ్ చేస్తున్నావు", అన్నాడు. అతను కూడా నవ్వుతూ ఇలా బదులిచ్చాడు, "సాధారణంగా ప్రజలు ఏదైనా అత్యవసరమైన పని ఉన్నప్పుడే ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నిస్తారు, కాబట్టి మనం వారికి దారి ఇవ్వాలి". వాళ్ళు ఇంటి దగ్గరికి వచ్చేసరికి రోడ్డు కాస్త ఇరుకుగా మారడంతో కారుని కొంచెం నెమ్మది చేసాడు. అకస్మాత్తుగా, ఒక పిల్లవాడు ఒక వీధిలో నుండి రహదారిపైకి పరిగెత్తాడు. అతను నవ్వుతూ, వారి కారు ముందు నుండి వేగంగా పరుగెత్తాడు. ఆ వ్యక్తి వేగం పెంచకుండా అలాగే వెళ్తూ, ఎవరికోసమో ఎదురు చూస్తున్నట్లుగా ఆ వీధి వైపుకు చూశాడు. అప్పుడు అకస్మాత్తుగా, మరొక పిల్లవాడు అదే వీధిలో నుండి బయటకు రహదారిపైకి పరిగెత్తుకుంటూ వచ్చి, వారి కారును దాటాడు, బహుశా మొదటి పిల్లవాడ్ని వెంబడిస్తున్నట్లుగా. నిపుణుడు చాలా ఆశ్చర్యపోయాడు, "మరో పిల్లవాడు బయటకు వస్తాడని మీకు ఎలా తెలుసు?" అనడిగాడు. అతను చాలా తేలికగా ఇలా చెప్పాడు, "పిల్లలు తరచుగా ఒకరి వెనుక ఒకరు పరిగెడుతూ ఉంటారు. జట్టు లేకుండా ఒక పిల్లవాడే ఇలా పరుగులు పెట్టడం దాదాపు అసాధ్యం."

దీనికి నిపుణుడు బిగ్గరగా నవ్వుతూ, "మీరు నిస్సందేహంగా చాలా క్రమబద్ధతతో, స్పష్టమైన తలంపుతో ఉన్నారు", అన్నాడు. ఇంటికి చేరుకున్న తర్వాత ఇద్దరూ కారు దిగారు. అప్పుడే ఇంటి వెనుక నుండి 7-8 పక్షులు వేగంగా ఎగురుతూ కనిపించాయి. అది చూసి ఆ వ్యక్తి నిపుణుడితో, "మీకు అభ్యంతరం లేకపోతే, మనం ఇక్కడే కాసేపు ఉందామా?" అన్నాడు. నిపుణుడు కారణం తెలుసుకోవాలనుకున్నాడు. "కొందరు పిల్లలు చెట్టు నుండి మామిడి పండ్లను దొంగిలిస్తూ ఉండవచ్చు. మన ఆకస్మిక రాక వారిలో భయాందోళనలను కలిగిస్తుంది, వారు భయపడి త్వరగా దిగడానికి ప్రయత్నిస్తే, కొంతమంది పిల్లలు చెట్టుపై నుండి పడి తమని తాము గాయపరచుకోవచ్చు", అని ఇంటి యజమాని చెప్పాడు. నిపుణుడు కాసేపు మౌనంగా ఉండి, తర్వాత మృదువుగా, నియంత్రిత స్వరంతో, " మిత్రమా, ఈ ఇంటికి వాస్తు తనిఖీలు, నివారణలు అవసరం లేదు" అన్నాడు. ఆ వ్యక్తి చాలా ఆశ్చర్యంతో, "ఎందుకు అలా?" అని అడిగాడు. ఆ నిపుణుడు ఇలా సమాధానమిచ్చాడు, "చాలా సున్నితత్వంతో, చుట్టుపక్కల ప్రజలందరి మంచి గురించి ఆలోచించే మీలాంటి వ్యక్తి ఎక్కడ ఉంటే, ఆ స్థలం లేదా ఆస్తి, వాస్తు నియమాల ప్రకారం చాలా పవిత్రంగా, ఆహ్లాదకరంగా, ఫలవంతంగా ఉంటుంది." మన మనస్సు, మెదడు ఇతరుల ఆనందానికి, శాంతికి ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభించినప్పుడు, మన చుట్టూ ఉన్న ఇతరులకే కాకుండా, మనకు కూడా మానసిక ప్రయోజనాలు, శాంతి, ఆనందం లభిస్తాయి. ఒక వ్యక్తి ఎల్లప్పుడూ ఇతరుల శ్రేయస్సు గురించి ఆలోచించినప్పుడు, తెలియకుండానే పుణ్యాన్ని పొందుతాడు, దాని కారణంగా ఇతరులు కూడా ప్రయోజనం పొందుతారు. అతను జ్ఞానోదయం పొందుతాడు. సంతోషకరమైన జీవితం కోసం మనం బాహ్య వాతావరణం,శాస్త్రసమ్మతమైన నియమాలపై ఆధారపడకుండా మనలో అటువంటి లక్షణాలను కూడా పెంపొందించుకోవాలి. హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం ప్రేమ, అంగీకారం, వినయం, సేవ, కరుణ, సానుభూతి, ముఖ్యంగా, ఒకరి అస్తిత్వపు ఉన్నత లక్ష్యాన్ని గుర్తించడం వంటి అనేక లక్షణాలను అభివృద్ధి చేస్తుంది.

**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**
**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**

# బంగారు కుటుంబాల దత్తతపై రెండు రోజుల్లో నీడ్ అసెస్మెంట్ సర్వే పూర్తి చేయాలి:సిఎస్




**కర్నూలు పెన్ పవర్ ఆగస్టు 7 :** బంగారు కుటుంబాలను మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యమని ఈవిషయంలో ఎవరినీ బలవంతం చేయవద్దని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు.బంగారు కుటుంబాల అవసరాలకు సంబంధించిన నీడ్ అసెస్మెంట్ సర్వేను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్,అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు,ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు,జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికలు,జిల్లాల్లో పిపిపి విధానంలో ప్రాజెక్టులు తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఆగష్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోవాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 10 లక్షల 10వేల బంగారు కుటుంబాలను లక్షా 12వేల మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు.బంగారు కుటుంబాలకు సంబంధించిన అవసరాలను దత్తత తీసుకున్న మార్గదర్శులు ద్వారా కల్పించేందుకు నిర్దేశించిన నీడ్ అసస్మెంట్ సర్వే ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని సిఎస్ విజయానంద్ జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు.స్వర్ణ ఆంధ్ర పి-4 కు సంబంధించి ఇప్పటికే సియం స్థాయిలో అందరు ప్రజాప్రతిధులు,అధికారులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని కావున దీనిపై ఎలాంటి సందేహాలకు అవకాశం లేదని అన్నారు.అంతేగాక పి-4పై సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా హేండ్ బుక్ ను కూడా రూపొందించి అందరు జిల్లా కలక్టర్లకు షేర్ చేయడం జరిగిందని దానిలోని అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుని ఆప్రకారం ఈకార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ హేండ్ బుక్ ను క్షేత్రస్థాయి అధికారులు,సిబ్బందికి కూడా షేర్ చేయాలని సిఎస్ అన్నారు. అనంతరం జిల్లాల్లో పబ్లిక్ ప్రవేట్ పార్టనర్ షిప్పు ప్రాజెక్టులకు సంబంధించి మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో భూమిని గుర్తించాలని కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.ఈప్రాజెక్టులు ఏర్పాటుకు సంబంధించి బడ్జెట్లో తగిన నిధులు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని కావున దీనిపై కలక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.పట్టణ స్థానిక సంస్థల్లో ఈప్రాజెక్టులు ఏర్పాటుకు తగిన భూమిని గుర్తించి ఆవివరాలను వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 2027-28 నాటికి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఇ పార్కు వంతున 175 నియోజవక్గాల్లో 175 ఎంఎస్ఎంఇ ప్రార్కులు ఏర్పాటుకు సంబంధించి భూసంబంధిత అంశాలు,జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికల గురించి రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ జిల్లాల్లో ఎక్కడెక్కడ భూములు అందుబాటులో ఉన్నాయో వాటిని వెంటనే గుర్తించాలని కలక్టర్లకు సూచించారు.ఇప్పటికే 98 ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటుకు తగిన భూములను కలక్టర్లు గుర్తించగా 54 పార్కులకు శంఖుస్థాపన,ప్రారంభోత్సవాలు కూడా జరిగాయని వివరించారు. ఈసమావేశంలో ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్,దేవాదాయ,ఆర్థిక శాఖల కార్యదర్శి వినయ్ చంద్,ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్,సిఇఓ ఎంఎస్ఎంఇ విశ్వ,ఆర్టీజిఎస్ సిఇఒ ప్రఖర్ జైన్,ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన కార్యదర్శిగా ... కొనకొండ్ల రాజేష్...






**అనంతపురం పెన్ పవర్ ఆగస్టు 7 :** అనంతపురం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ గారు మరియు జాతీయ కౌన్సిల్ మెంబర్, కర్నూల్ ఇంచార్జ్ అంకాల రెడ్డి గారి చేతుల మీదగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. భారతీయ జనతా పార్టీలో నిజాయితీగా నా శక్తి వంచన లేకుండా పని చేస్తానని, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు దృష్టికి తీసుకెళ్తూ జిల్లా అధ్యక్షులు కొనగండ్ల రాజేష్ గారి అధ్యక్షతన బిజెపిని జిల్లాలో మరింత బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.మైదుకూరు ఆంజనేయులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, అనంతపురం..

## కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలలో

# అర్హులందరూ పేర్లు నమోదు చేసుకోవాలి

**- గ్రామపంచాయతీ స్థాయిలో ఆర్థిక స్వావలంబన సాధించాలి - అమరావతి సర్కిల్ ఎస్బిఐ సిజిఎం రాజేష్ కుమార్ పాటిల్**



**నంద్యాల, పెన్ పవర్ ఆగస్టు 7 :** కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలలో అర్హులందరూ తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలని అమరావతి సర్కిల్ ఎస్బిఐ సిజిఎం రాజేష్ కుమార్ పాటిల్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో... కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలపై గ్రామస్థాయి ఆర్థిక స్వావలంబనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జన్ ధన్ యోజన, పిఎం జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల పై ఎస్బిఐ ఖాతాదారులు, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అమరావతి సర్కిల్ ఎస్బిఐ సిజిఎం మాట్లాడుతూ... ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రాలలో సామాజిక భద్రత పథకాలలో అర్హులైన వారందరూ పేర్లు నమోదు చేసుకోవచ్చునన్నారు. ఆర్బిఐ సూచనలు అనుసరించి... గ్రామపంచాయతీ స్థాయిలో ఆర్థిక సావలంబన సాధించడానికి ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా బ్యాంకులో అందిస్తున్న సేవలపై విశదీకరించారు. సైబర్ నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై అడిషనల్ ఎస్పీ జావలి సమావేశంలో అవగాహన కల్పించారు. అనంతరం ప్రమాదంలో మృతి చెందిన రెండు కుటుంబాలకు సంబంధించి జీవిత బీమా రెండు లక్షల రూపాయల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అంతకుముందుగా కార్యక్రమంలో కర్నూలు కళాజాత కళాకారులు సామాజిక భద్రతా పథకాలపై జానపద రీతిలో వినోదాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ డీజీఎం వి. హేమ, ఆర్ ఎం సూర్య ప్రతాప్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, నాబార్డ్ డీడీఎం కార్తీక్, డిఆర్డిఏ పిడి వైవి శ్రీధర్ రెడ్డి, ఫైబర్ సీఐ వంశీ, తిమ్మరాజు పల్లి, చాపిరేవుల సర్పంచులు శేషారెడ్డి, డివన్ రాజు, యూనియన్, ఇండస్, యాక్సిస్ మరియు ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలి
## సీఈఓ, సెట్కూరు డా. కె.వేణుగోపాల్






**నంద్యాల పెన్ పవర్ ఆగస్టు 7 :** సెట్కూరు – యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జ్యోతిభాపూలే గురుకుల పాఠశాల, డోన్ నందు 'హర్ ఘర్ తిరంగా' (ప్రతి ఇంటి పై మువ్వన్నెల జండా) ప్రచార కార్యక్రమం లో భాగంగా సీఈఓ, సెట్కూరు డా!! కె. వేణుగోపాల్ గారు మాట్లాడుతూ లిహర్ ఘర్ తిరంగా ప్రతి భారతీయుడిని తమ ఇళ్లలోకి తిరంగను తీసుకువచ్చి, మన దేశ స్వాతంత్ర్య వేడుకలలో గర్వంగా ఎగురవేయమని, భారత జాతీయ జెండా కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదు, మన దేశ ఐక్యతకు చిహ్నం అని తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబించే విధంగా లిహర్ ఘర్ తిరంగా ప్రచారకార్యక్రమాలు ఆగష్టు 2 నుంచి 15 వ తేదీ వరకు గ్రామ పంచాయతీ స్థాయి నుంచి దేశ రాజధాని వరకు నిర్వహిస్తున్నారని తెలిపారు. భారత జాతీయ జెండాతో ప్రతి పౌరుడు గౌరవ భావంతో ఉండాలని, ఈ ప్రచారం ద్వారా లోతైన వ్యక్తిగత మరియు హృదయపూర్వక సంబంధంగా మార్చడానికి ప్రయత్నిస్తుందని, ప్రతి పౌరుడిలో లోతైన దేశభక్తిని పెంపొందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. యువత స్వాతంత్ర సమర యోధుల త్యాగాలను ఎన్నటికీ మరువరాదని వారి ఆశయాలకు అనుగుణంగా మహనీయుల అడుగుజాడల్లో నడవాలి అని పిలుపునిచ్చారు. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ భారత పౌరులందరు కుల, జాతి, మతాలకు అతీతంగా సోదర భావనతో మెలగాలని, ఐక్యతతో దేశభివృద్ధికి తోడ్పాడాలని కోరారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీమతి అరుణ గారు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులందరూ స్వాతంత్ర దినోత్సవాన్నీ పురస్కరించుకొని తమ ఇళ్లపై జాతీయ జండా ఎగురవేసి హారఘర్ తిరంగా కార్యక్రమం ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సూపరింటెండెంట్ శ్యాంబాబు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై పోలీసు శాఖ అనుచిత వ్యాఖ్యలు సరికాదు - ఏపీయూడబ్ల్యూజే

**కడప పెన్ పవర్ ఆగస్టు 7 :** నిత్యం ప్రజాసేవలో ఉండే జర్నలిస్టులపై కడప పోలీసు శాఖ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కడప జిల్లా ఏపీయూడబ్ల్యూజే శాఖ స్పష్టం చేసింది. నల్లగొండువారిపల్లె ఘటనపై డీఐజీ వివరణను వక్రీకరించి వక్రబుద్ధితో, ఒక పార్టీకి వత్తాసు పలికేలా వార్తలు రాశారంటూ జర్నలిస్టుల ఆత్మ గౌరవాన్ని కించపరచడం సరికాదని యూనియన్ నేతలు అన్నారు. పోలీసులు పేర్కొంటున్న ప్రెస్మీట్లోని వ్యాఖ్యలను ఎవరూ వక్రీకరించలేదని, డీఐజీ కోయప్రవీణ్ మాట్లాడిన మాటలనే యదాతథంగా ప్రసారం చేశారని పేర్కొన్నారు. ఒక బాధ్యతాయుతమైన ఉన్నత పదవిలో ఉన్న అధికారి ఎవరూ కూడా పరుషపదజాలం ఉపయోగించడం ఏమాత్రం వాంఛనీయం కాదన్నారు. అదే అంశాన్ని మీడియాలో యథాతథంగా ప్రసారం చేయడం ఏవిధంగా తప్పవుతుందని ప్రశ్నించారు. మీడియా తన బాధ్యత తాను నిర్వర్తించిందని దానికి రాజకీయ పార్టీలకు జర్నలిస్టులను అంటగట్టడం సరికాదన్నారు. పోలీసు శాఖ విడుదల చేసిన ప్రెస్నోట్ సదరు జర్నలిస్టులకు ఇచ్చిన నోటీసుల్లో వాడిన పదజాలం ఆక్షేపణీయమన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టి శాంత భద్రతల సమస్య ఉత్పన్నమయ్యేలా టీవీ ప్రసారాలు ఉన్నాయంటూ అభాండాలు మోపడం తగదన్నారు. డీఐజీ కోయ ప్రవీణ్ వ్యాఖ్యలను వక్రీకరించడం మీడియా పని కాదన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకుడు పి. రామసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం. బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి.వెంకటరెడ్డిలు ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.


# నగరంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ





**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 07 :** అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీని నగరంలోని డిఆర్డిఏ కార్యాలయం నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు నిర్వహించారు. గురువారం జిల్లా పర్యాటక అధికారి మరియు నోడల్ అధికారి జయకుమార్ బాబు, మెప్మా పిడి విశ్వజ్యోతి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి, మెప్మా పిడి మాట్లాడుతూ అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో తిరంగ ర్యాలీలు నిర్వహించామన్నారు. జిల్లా అంతటా స్వయం సహాయక సంఘాలు తిరంగ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. తిరంగ రంగు థీమ్ వస్తువుల అమ్మకం, సెల్ఫీ బూత్‌ల ఏర్పాటు చేశామన్నారు. అనంతరం జిల్లా పర్యాటక అధికారి, డిఆర్డీఏ పిడి శైలజ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నగరంలోని జేఎన్టీయూ రోడ్ లో మహిళా సమాఖ్య కార్యాలయం నుంచి జేఎన్టీయూ ఆడిటోరియం వరకు తిరంగ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.


## స్వర్ణాంధ్ర, పి.4పై వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతి, ఆగస్టు 07 :** ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం స్వర్ణ ఆంధ్ర, పి4 ఫౌండేషన్,సానుకూల ప్రజా అవగాహన& ఆర్టీజిఎస్ ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్,175 ఎంఎస్ఎంఇ పార్కులు, ప్రధాన ప్రాజెక్టుల భూసమస్యలు ,జిల్లా స్థాయి లాజిస్టిక్స్ ప్రణాళిక, జిల్లాల్లో పిపిపి ప్రాజెక్టులు, ఎన్‌పిసిఐ యాక్టివేషన్-అన్నదాత సుఖీభవ, యూరియా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. తిరుపతి జిల్లా కలెక్టర్ బంగ్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్.

## కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం







**అనంతపురము, పెన్ పవర్ ఆగస్టు 07 :** స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు, ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు, జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికలు, జిల్లాల్లో పిపిపి విధానంలో ప్రాజెక్టులు, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఏజెంట్ స్పేస్ తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంబంధిత శాఖల కార్యదర్శులు, రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్. యువరాజ్,ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్,ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్ చంద్,ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్,సిఇఓ ఎంఎస్ఎంఇ విశ్వ,ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్ తదితరులతో కలిసి పాల్గొని జిల్లా కలెక్టర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేయగా అనంతపురము జిల్లా కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నుండి జిల్లా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ ఈ.బి దేవి, డిఆర్డిఎ పిడి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆగష్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోవాలని లక్ష్యం


### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**అమరావతి, పెన్ పవర్ ఆగష్టు 07 :** బంగారు కుటుంబాలను మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యమని ఈవిషయంలో ఎవరినీ బలవంతం చేయవద్దని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు. బంగారు కుటుంబాల అవసరాలకు సంబంధించిన నీడ్ అసెస్మెంట్ సర్వేను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్,అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు,ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు,జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికలు,జిల్లాల్లో పిపిపి విధానంలో ప్రాజెక్టులు తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. అనంతపురము జిల్లా కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నుండి జిల్లా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ ఈ.బి దేవి, డిఆర్డిఎ పిడి తదితర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఆగష్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోవాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 10 లక్షల 10వేల బంగారు కుటుంబాలను లక్షా 12వేల మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు.బంగారు కుటుంబాలకు సంబంధించిన అవసరాలను దత్తత తీసుకున్న మార్గదర్శులు ద్వారా కల్పించేందుకు నిర్దేశించిన నీడ్ అసెస్మెంట్ సర్వే ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని సిఎస్ విజయానంద్ జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు.స్వర్ణ ఆంధ్ర పి-4 కు సంబంధించి ఇప్పటికే సియం స్థాయిలో అందరు ప్రజాప్రతిధులు,అధికారులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని కావున దీనిపై ఎలాంటి సందేహాలకు అవకాశం లేదని అన్నారు.అంతేగాక పి-4పై సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా హేండ్ బుక్ ను కూడా రూపొందించి అందరు జిల్లా కలక్టర్లకు షేర్ చేయడం జరిగిందని దానిలోని అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుని ఆప్రకారం ఈకార్యక్రమాన్ని విజయ వంతంగా ముందుకు తీసుకువెళ్లేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ హేండ్ బుక్ ను క్షేత్రస్థాయి అధికారులు,సిబ్బందికి కూడా షేర్ చేయాలని సిఎస్ అన్నారు. అనంతరం జిల్లాల్లో పబ్లిక్ ప్రవేట్ పార్టనర్ షిప్పు ప్రాజెక్టులకు సంబంధించి మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో భూమిని గుర్తించాలని కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.ఈప్రాజెక్టులు ఏర్పాటుకు సంబంధించి బడ్జెట్లో తగిన నిధులు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని కావున దీనిపై కలక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పట్టణ స్థానిక సంస్థల్లో ఈప్రాజెక్టులు ఏర్పాటుకు తగిన భూమిని గుర్తించి ఆవివరాలన అనే వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 2027-28 నాటికి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఇ పార్కు వంతున 175 నియోజవక్గాల్లో 175 ఎంఎస్ఎంఇ ప్రార్కులు ఏర్పాటుకు సంబంధించి భూసంబంధిత అంశాలు,జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికల గురించి రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ జిల్లాల్లో ఎక్కడెక్కడ భూములు అందుబాటులో ఉన్నాయో వాటిని వెంటనే గుర్తించాలని కలక్టర్లకు సూచించారు.ఇప్పటికే 98 ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటుకు తగిన భూములను కలక్టర్లు గుర్తించగా 54 పార్కులకు శంఖుస్థాపన,ప్రారంభోత్సవాలు కూడా జరిగాయని వివరించారు. ఈసమావేశంలో ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్,దేవాదాయ,ఆర్థిక శాఖల కార్యదర్శి వినయ్ చంద్,ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్,సిఇఓ ఎంఎస్ఎంఇ విశ్వ,ఆర్టీజిఎస్ సిఇఒ ప్రఖర్ జైన్,ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

### - జిల్లా విద్యాశాఖాధికారి కెవియన్ కుమార్





**తిరుపతి, పెన్ పవర్ ఆగష్టు 7 :** ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి కెవియన్ కుమార్ అన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా విద్యాశాఖాధికారి చాంబర్ నందు బుధవారం జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యాన కేంద్రాల సమన్వనయ కర్తతో కలిసి అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించి అత్యలవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూ ల్ అడ్మిషన్ ప్రబక్రియలో ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను మాత్రమే వసూలు చేయాలని చెప్పారు.అధికారులు అందించిన మార్గ్గాదర్శ్కాలను తప్పజక పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏ అధ్యఅయన కేంద్రమైనా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నట్లు పిర్యా దులు వస్తేచ ఆ కేంద్రాన్ని ఇన్స్టిక్టిచవ్ చేయాలని డైరెక్టర్ ఆదేశించినట్లు వివరించారు. ఓపెన్ స్కూల్ లక్ష్యాన్ని చేరుకోవడంలో అందరి కృషి అవసరమని తెలియజేశారు. అధ్యియన కేంద్రాల పరిధిలో రెగ్యు లర్ పది,ఇంటర్మీడియట్ నందు ఫెయిల్ అయి వున్న విద్యార్థుల వివరాలను సేకరించి,వారిని సంప్రలదించి ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్ పొందేటట్టు కృషి చేయాలని తెలియజేశారు. ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు కూడా రెగ్యులర్ పాఠశాల సర్టిఫికెట్లితో సమానమైనవన్నారు. ఎవరో చేసే పొరపాట్లకు వ్యావస్థనకు చెడ్డక పేరు రావటం సరికాదని అన్నారు.ఓపెన్ స్కూటల్ లో చదవటానికి, రాయటానికి కనీస విషయ పరిజ్ఞానం వున్న వారినే అడ్మిషన్ చేసుకోవడం మంచిదని సూచించారు. అడ్మిషన్ కోసం వచ్చిన విద్యార్థులతో,వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రచవేశం ఇవ్వాలన్నారు. అడ్మిషన్లట ప్రనక్రియ అంతా పారదర్శ్కంగా వుండాలని చెప్పారు.ఓపెన్ స్కూ నడపటం సామాజిక సేవా కార్యక్రమంగా డీఈఓ అభివర్ణించారు.అధ్యలయన కేంద్రాల సమన్వ య కర్తలు జాతి నిర్మాణంలో భాగాస్వాములన్న సంగతి మరువకూడదని హితవు పలికారు.అడ్మిషన్ల సందర్భంగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా చూడాలని కోరారు.పుస్తాకాలు,సర్టిఫికెట్లు అభ్యర్థులలకు పోస్టులో పంపుతున్నారని,దీని వలన పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. అడ్మిషన్ల సమయం మరింతగా పెంచాలని అధ్యాణ కర్తులు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు.గత విద్యాసంవత్సరంకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇంకనూ కొంతమందికి రాలేదని అధికారులకు తెలిపారు.ఓఫెన్ స్కూయల్స్ పరీక్షలు జరిగే సమయం లో ఇతర పోటీ పరీక్షలను నిర్వహించకుండా చూడాలని కోరారు. సర్టిఫికెట్లన పంపిణీని పరిశీలించు కోవటానికి సులభతరం చేసామని చెప్పారు.అందరి దృష్టి ఓపెన్ స్కూల్స్ పై ఉన్నదని దానికి తగ్గట్టుగా సమన్వయకర్తలు మసలుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి కేంద్రానికి మార్గదర్శకాలతో కూడిన ప్రాస్పెక్టర్స్ అందించామని, వాటిని అనుసరించి అడ్మిషన్లు చేయాలన్నారు.రాష్ట్ర ఓపెన్ స్కూరీల్స్ సొసైటీ సమన్వ్య కర్తగ నరసింహారావు మాట్లాడుతూ అధ్యంయన కేంద్రాల సమన్వేయకర్త సమస్యసలను ఉన్నాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిస్కటరించటానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మరియు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్, గురుస్వామి రెడ్డి,తిరుపతి జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు,జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 5712 నేత కార్మికులకు 4 వేలు ఎన్టిఆర్ భరోసా

### జిల్లాలో నేటి నుండి చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూం కార్మికులకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితం

### ఘనంగా నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ : డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్








**వెంకటగిరి, పెన్ పవర్ ఆగష్టు 07 :** నేడు 11వ జాతీయ చేనేత దినోత్సవం లో భాగంగా వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, చేనేత కార్మికులు కలసి వెంకటగిరి క్రాస్ రోడ్డు కూడలి నుంచి త్రీ భువన్ సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు. గురవారం ఉదయం స్థానిక వెంకటగిరిలో 11 వ జాతీయ చేనేత దినోత్సవంలో భాగంగా నిర్వహించిన ర్యాలీ అనంతరం పద్మశాలి కళ్యాణమండపం నందు ఘనంగా ఏర్పాటు చేసిన 11 వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ స్థానిక వెంకటగిరి నియోజకవర్గ ఎం.ఎల్.ఏ కురుగొండ్ల రామకృష్ణతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మనందరికీ జాతీయ చేనేత దోనోత్సవాన్ని ఆగస్టు 7, 2015వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం గుర్తించడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం చేనేత దినోత్సవం ప్రతి సంవత్సరం చాలా ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందని తెలిపారు. గతసంవత్సరంలో కూడా ఇదే వేదిక మీద చేనేత దినోత్సవాన్ని నిర్వహించుకున్నామని, అప్పుడు కూడా చాలా సమస్యలు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రోత్బలంతో గడిచిన సంవత్సరం చాలా వరకు సమస్యలను మనం పరిష్కరించడం జరిగిందని, అవి కాకుండా నేతన్నలకు ఉన్న చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తోందని తెలిపారు. ఈ రోజు మనం జరుపుకుంటున్న ఈ వేడుకకు ఒక చరిత్ర ఉందని 1905, ఆగస్టు 7 న ప్రారంభం అయినటువంటి స్వదేశి ఉద్యమంలో స్వదేశీ పరిశ్రమలను ముఖ్యంగా చేనేత కార్మికులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. స్వదేశీ ఉద్యమం జరిగి ఈ రోజుకు సుమారు 120 సంవత్సరాలు అయిందన్నారు. దానిని స్మరించుకొని ఆగస్టు 7 న జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. తిరుపతి జిల్లాలో సుమారు 6 వేలు పైన చేనేత కుటుంబాలు ఉన్నాయని, ముఖ్యంగా వెంకటగిరి, శ్రీకాళహస్తి,గూడూరు, నారాయణవనం లో ఉన్నారన్నారు. వెంకటగిరి పట్టు, కాటన్ చీరలు, జన్దారీ చీరలు ప్రసిద్ధి గాంచాయన్నారు. నారాయణవనం పెళ్లి పట్టు చీరలు, పుత్తూరు టవల్స్, దోతీలు ఇక్కడ బాగా ప్రసిద్ధి చెందినవి, జిల్లాలో దాదాపు 29 ప్రాధమిక చేనేత సహకార సంఘాలు పని చేస్తున్నాయని, వెంకటగిరిలో 7 సంఘాలు యాక్టివ్ గా పని చేస్తున్నాయని, 2024-25 సంవత్సరానికి గాను పి.ఎం ముద్ర యోజన పథకం క్రింద 148 మంది చేనేత కార్మికులకు రుణాలు ఇవ్వడం జరిగిందని, సుమారు 42 మంది చేనేత కార్మకులకు 41లక్షలతో రుణాలు మంజూరు చేశామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎన్.టి.ఆర్. పెన్షన్ భరోసా కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందని, ప్రతి నెలా 1 వ తారీకున మనం ఇంటింటికి వెళ్లి సచివాలయ సిబ్బంది తో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గౌ. ముఖ్యమంత్రి తో పాటు ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారని, అందులో భాగంగా మన జిల్లాలో సుమారు 5712 చేనేత కార్మికులకు నెలకు 4 వేలు చొప్పున ఎన్టిఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్నామన్నారు. వెంకటగిరి నందు కోటి యాభై రెండు లక్షలతో 182 చేనేత కార్మికులతో పోలేరమ్మ చేనేత క్లస్టర్, శ్రీకాళహస్తి నందు 191 మందితో 90 లక్షలతో శ్రీకాళహస్తీస్వర స్మాల్ క్లస్టర్, నారాయణవనంలో 171 మంది కార్మికులతో కోటి రూపాయలతో నారాయణవనం స్మాల్ క్లస్టర్ మంజూరు కాబడిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ఎక్జిబిశన్ ఎక్స్పోలలో వెంకటగిరిలో నైపుణ్యం గల చేనేత కార్మికులు నేచిన వెంకటగిరి పట్టు, కాటన్ చీరలు, జన్దారీ చీరలను టాటా,తనేరా, ఆదిత్య బిర్ల, గౌరంశ వంటి ప్రసిద్ధి సంస్థలు కొనుగోలు చేస్తున్నాయన్నారు. గడిచిన రెండువారాలు క్రితం శ్రీ లంకా శ్రీనివాసులు వారికి ప్రతిష్టాత్మకమైన సంత్ కబీర్ అవార్డు రావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి అవార్డు మన జిల్లాకు రావడం చాలా గర్వకారణమని అందుకు కారణమైన వెంకటగిరికి చెందిన చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని వీరికి సభా ముఖంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. చేనేత రంగంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు సంత కబీర్ అవార్డును ఈ రోజున శ్రీనివాసులు గారు ప్రధాన మంత్రి గారి చేతుల మీదుగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా మరో గొప్ప విషయం ఏంటంటే జరిగిన వారం రోజుల్లోనే మన కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి ఒక జిల్లా ఒక ప్రోడక్ట్ అవార్డులో దేశంలోనే వెంకటగిరి చీరలకు గోల్డెన్ అవార్డు రావడం జరిగిందని ఆ అవార్డును కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోషల్ చేతుల మీదుగా నేను అందుకోవడం జరిగిందని అన్నారు. గౌ. ముఖ్యమంత్రివర్యులు తిరుపతి జిల్లాలో నేటి నుండి చేనేత కార్మికులకు 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా అందిస్తున్నారని అలాగే పవర్ లూం కార్మికులకు 500 యూనిట్లను అందివ్వనున్నారని అన్నారు. ప్రభుత్వంపై ఎంతో ఆర్థిక భారం ఉన్నప్పటికీ చేనేతల మేలుకోరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉచితంగా కరెంటును అందిస్తున్నదని దీనికి చేనేతలు ప్రభుత్వం పట్ల కృతజ్ఞత చూపాలని అన్నారు. చేనేత కార్మికులకు మరింత ప్రోత్సాహకాన్ని అందించేలా ముద్ర లోన్లు అందివ్వాలని ఎల్డిఎంని ఆదేశించారు. చేనేతలకు ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని, మీ సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తామని తెలిపారు. వెంకటగిరి ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ.. దేశంలోనే వెంకటగిరి చీరలకు అత్యంత డిమాండ్ ఉన్నందునగౌ. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ రైతుల తర్వాత చేనేత కార్మికులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వారికి మరిన్ని ప్రోత్సాహకాలను అందిస్తూ వారిని అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు. జిల్లాలోని ప్రజలు వెంకటగిరి చేనేత కార్మికులు వేసిన డిజైన్లను విరివిగా ఆదరించాలని కోరారు. వారికి మరింత ప్రోత్సాహకాలను అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తో కలిసి చేనేతలకు రూ. 60 లక్షల ముద్ర వీవర్స్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ ఏడి రమేష్, ఎల్‌డిఎం గుంటూర్ రవికుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు,చేనేత సంఘ నాయకులు గంగాధర్, విశ్వనాధన్, లక్ష్మీపతి, సత్యనారాయణ, రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### - ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ





**అనంతపురం, పెన్ పవర్ ఆగష్టు 7 :** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ చైర్మన్ మరియు డైరెక్టర్ శివ్ నారాయణ శర్మ తెలిపారు. గురువారం అనంతపురం జేఎన్టీయూలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కేంద్రంలో బోర్డు సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా హబ్ ద్వారా చేపట్టవలసినపనులపై ముందస్తు ప్రణాళిక రూపొందించేందుకు సలహాలు,సూచనలుఇవ్వవలసిందిగా బోర్డు సభ్యులను కోరారు. అలాగే ఇన్నోవేషన్ హబ్ మరియు పారిశ్రామిక రంగ అభివృద్ధికి బోర్డ్ డైరెక్టర్లు తగినంతగా సహకరించాలని కోరారు. అనంతరం అజెండా మేరకు పలు అంశాలను చర్చించి ఆమోదించారు. అలాగే హబ్ - స్పోక్ సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నోవేషన్ సెంటర్ నిర్వహణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజికబాధ్యతకిందపారిశ్రామిక సంస్థల ద్వారా నిధులను సమకూర్చడంజరుగుతుందని తెలిపారు. స్కిల్స్ డెవలప్మెంట్ ఇన్నోవేషన్, స్టార్టప్స్, ఫెసిలిటేషన్ కేంద్రంగా ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ యువతకు ఎంతగానో దోహద పడనున్నదన్నారు. ముఖ్యంగా యువతకుఆసక్తి ఉన్నరంగాలలో సరైన దిశానిర్దేశంచేయడం,వారికితగినసాంకేతికపరిజ్ఞానాన్ని అందించడం ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఇన్చార్జి కలెక్టర్ పేర్కొన్నారు. అంతేగాక సామాజిక వ్యాపారం, గ్రామీణ ఔత్సాహికమహిళా పారిశ్రామిక వాణిజ్య వేత్తలకు శిక్షణ ఈకేంద్రంలోనిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే స్టార్టప్లను ఏర్పాటు చేసి ఇందులో తయారీ సాంకేతిక వ్యవసాయ అనుబంధ రంగాలు, సోలార్ ఎనర్జీ ఇండస్ట్రీలలో ఎక్కువగా యువతకుఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉంటుందన్నారు. ఈ స్టార్టప్ నుండి నిర్దేశించిన పెట్టుబడులు సమీకరిస్తూ మహిళలకు, యువతకు నైపుణ్యం కలిగిన వారికి ప్రాధాన్యం కల్పించడం జరుగుతుందన్నారు. స్టార్ట్ ప్ లతో రానున్న రోజుల్లో వేలాది ఉద్యోగాలను కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగాపెట్టుకున్నట్లు ఇంచార్జ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒక స్టార్టప్ నెలకొల్పడం వల్ల ఈ హబ్ కీలక పాత్ర పోషిస్తుందని భావించాలన్నారు.ప్రస్తుతం శాశ్వత ప్రాంగణంఅందుబాటులోకి వచ్చేంతవరకు మౌలిక వసతులు కల్పించేందుకు కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమ య్యేలా చూడడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

ఈ విషయంలో ఇన్నోవేషన్ టాస్ఫోర్స్ గా బోర్డ్ డైరెక్టర్లు సంపూర్ణసహకారాలుఅందించాలని కోరారు. ప్రస్తుతం పలు పారిశ్రామికవేత్తలద్వారాఆయా పరిశ్రమలు ప్రమోటర్లుగా సహకారాలుఅందించాలన్నారు. అంతకుముందు భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా సీఈఓ తదితర ఉద్యోగ సిబ్బంది నియామకాలు, ఆర్థిక వనరుల సేకరణ, వ్యయ ఖర్చులు, ల్యాబ్ లు ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. అలాగే ఉమ్మడిజిల్లాలో ఉన్నజేఎన్టీయూ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న విద్యార్థులకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌పై అవగాహన కార్య క్రమాల చర్యలు తీసుకోవడంపై నిర్ణయించి సమావేశంలో ఆమోదించారు. ఈ కేంద్రంలో ఔత్సాహికపారిశ్రామికవేత్తలకు, కళా శాలల విద్యార్థులకు సలహాలు, సూచనలు అందించేందుకు సచివాలయ సిబ్బందిని ఉపనియామకాలుచేసుకొని వారికి శిక్షణ ఇచ్చి ఇన్నోవేషన్ హబ్‌పై అవగాహన కల్పించే విధంగా ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ బోర్డు డైరెక్టర్లు కనకారావు, పి.కె.మురుగన్(జేఎస్ డబ్ల్యూ) అనంతపురం జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, కేంద్రీయ విశ్వవిద్యాలయం కివాడే, యోగేష్ ఇందివర్ (భారత్ ఫోర్జ్) నవీన్ శర్మ (రేమండ్) స్కిల్ డెవలప్మెంట్ నోడల్ అధికారి ప్రతాపరెడ్డి, కంపెనీ సెక్రటరీ వెంకటేష్ దబ్బర, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, కియా ప్రతినిధి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'వర్మ' తీరు.. న్యాయ వ్యవస్థపై క్షిపణి ప్రయోగం లాంటిది!



**హైదరాబాద్ పెన్ పవర్:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తీరుపై సుప్రీంకోర్టు.. తీవ్ర సంచలన వ్యాఖ్యలు చేసింది. %---%వర్మ%-% తీరు.. న్యాయ వ్యవస్థపై క్షిపణి ప్రయోగం లాంటిది%--% అని పేర్కొంది. ఆయన వేసిన పిటిషన్‌ను కూడా కొట్టి వేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తుల వ్యవహార శైలి.. సుప్రీంకోర్టును, భారత పవిత్ర న్యాయవ్యవస్థను కూడా ప్రశ్నించేలా ఉందని.. దీనిని ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించేది లేదని కూడా సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ క్రమంలో ఆయనను పదవి నుంచి తప్పించడం తప్ప.. మరో మార్గం లేదని పేర్కొంది.

**ఎవరు? ఏంటి?**

జస్టిస్ యశ్వంత్ వర్మ.. ఈ ఏడాది జనవరిలో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా.. పదోన్నతి పొందారు. ఈ క్ర మంలో మార్చిలో ఆయన ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది. దీనిని నిలువరించేందుకు ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారులు రంగంలోకి దిగారు. నీళ్లు కొట్టారు. కానీ, ఆ ఇంట్లోని స్టోర్ రూమ్‌లో.. నిల్వ చేసి.. 500 రూపాయల నోట్ల కట్టలు(వందల కోట్లు ఉంటాయని అంచనా) బయట పడ్డాయి. వీటిలో సగం కాలి పోగా.. మిగిలిన వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అప్పటికే దేశంలో న్యాయవ్యవస్థపై విమర్శ ల పెల్లుబుకుతున్నాయి

ఖచ్చితంగా ఆసమయంలో వర్మ ఇంట్లో దొరికిన నగదు మరింత కలకలం రేపడంతో సుప్రీంకోర్టు సీరియస్‌గా తీసుకుని.. ఆయనను ఎలాంటి పనీ అప్పగించకుండా.. అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. అంతేకాదు.. సదరు నోట్ల కట్టలపై విచారణకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో కమిటీ వేసింది. ఈ కమిటీ పలుమార్లు విచారణ చేసి నివేదిక ఇచ్చింది. దీనిని అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖన్నా కేంద్రానికి పంపించారు. వర్మను పదవి నుంచి తప్పించాలని సిఫారసు చేశారు.

ప్రస్తుతం ఈ వ్యవహారంపై పార్లమెంటు ఉభయ సభల్లోనూ తీర్మానాలు పెండింగులో ఉన్నాయి. అయితే.. ఇంతలోనే సుప్రీంకోర్టు నియమించిన కమిటీలో తప్పులు ఎత్తి చూపుతూ.. సుప్రీంకోర్టును తప్పుబడుతు.. జస్టిస్ వర్మ.. అదే కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై రెండు సార్లు జరిగిన విచారణలో సుప్రీంకోర్టు ఆయనను తీవ్రంగా తప్పుబట్టింది.తాజాగా జరిగిన విచారణలో %---%వర్మ%-% తీరు.. న్యాయ వ్యవస్థపై క్షిపణి ప్రయోగం లాంటిది%--% అని వ్యాఖ్యానిస్తూ.. ఆయన పిటిషన్‌ను కొట్టి వేసింది. దీంతో పార్లమెంటు ద్వారా ఆయనను అభిశంసించేందుకు మార్గం సుగమం అయింది. చిత్రం ఏంటంటే.. ఈయన అభిశంసన తీర్మానం వివాదం అయి.. దేశ ఉపరాష్ట్రపతిగా ఉన్న ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# కాలం గుర్తుచేస్తుంది.. ట్రంప్ సుంకాలపై జొమాటో సీఈవో పోస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ ఉత్పత్తులపై భారీగా పన్నులు విధించడం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. భారత్‌ను మిత్రదేశంగా పేర్కొంటూనే, దిగుమతులపై 50% వరకు పన్నులు విధించాలన్న ఆయన నిర్ణయంపై రాజకీయ, పారిశ్రామిక వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

**ట్రంప్ పన్నుల వివరాలు**

ట్రంప్ తాజా ప్రకటన ప్రకారం భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా ఉత్పత్తులు, తోలు ఉత్పత్తులపై అదనంగా 25% పన్నులు విధించబడతాయి. ఇప్పటికే ఉన్న 25% పన్నులకు ఇది అదనం కావడంతో, మొత్తం పన్ను భారం 50%కు చేరనుంది. ఈ నిర్ణయం ఈ నెల 27వ తేదీ నుంచి అమలులోకి రానుంది. ఈ భారీ పన్నులు భారతీయ వ్యాపార రంగానికి పెద్ద సవాలుగా మారనున్నాయి.

**దీపిందర్ గోయల్ వ్యాఖ్యలు**

ఈ పరిణామాలపై గోయల్ తన ఎక్స్ ఖాతాలో ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఆయన పోస్ట్‌లో దేశానికి ఆత్మవిశ్వాసాన్ని నింపేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయి. "కాలం ఎప్పటికప్పుడు మన స్థానం ఏంటో గుర్తుచేస్తూనే ఉంటుంది. ఇప్పుడు పన్నుల రూపంలో మనముందు ఓ సవాల్ ఉంది. కానీ ఇవన్నీ ఎలా ఉన్నా, మన పనిని మనం నిరంతరం చేస్తూ ముందుకు సాగాలి. మన భవిష్యత్తును మనమే నిర్మించుకోకపోతే, ప్రపంచ శక్తులు మనపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఇలాంటి సమయంలో మనం ఆర్థికంగా, సాంకేతికంగా, రక్షణపరంగా, ముఖ్యంగా మన ఆశయాల్లో ఒక సమష్టిగా ముందుకు వెళ్లాలనే సంకల్పం తీసుకోవాలి. అప్పుడే మనం నిజమైన సూపర్‌పవర్‌గా ఎదుగుతాము." అని తెలిపారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమయ్యాయి. చాలామంది గోయల్ వ్యాఖ్యలను దేశభక్తి, ధైర్యానికి నిదర్శనంగా పేర్కొంటున్నారు.


**భారత్ అధికారిక స్పందన**

ట్రంప్ నిర్ణయంపై భారత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది అన్యాయం.. అనుచితం అని పేర్కొంది. భారత ప్రభుత్వం తమ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అన్ని మార్గాలను పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అమెరికాతో ఈ అంశంపై చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఈ పరిణామాలు భవిష్యత్తులో అమెరికా-భారత్ సంబంధాలను ఎలా ప్రభావితం చేస్తాయనేది వేచి చూడాలి.

ఈ క్లిష్ట సమయంలో గోయల్ వ్యాఖ్యలు ప్రజలలో ధైర్యాన్ని, ఆత్మనిర్భర్ భారత్ దిశగా ముందుకు సాగాలనే సంకల్పాన్ని నింపుతున్నాయి.

# వైసీపీ వర్సెస్ వివేకా !

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీకి ఎన్నో సమస్యలు మరెన్నో చిక్కు ముడులు ఆ పార్టీ నాయకులే చెప్పుకున్నట్లుగా సమస్యల నుంచి సంఘర్షణల నుంచి వైసీపీ పుట్టింది. ఈ రోజుకీ సమస్యలతోనే ఆ పార్టీ అలా ముందుకు సాగుతోంది అధికారంలో ఉన్నా లేకపోయినా వైసీపీకి ఉన్న సమస్యలు కొని తెచ్చుకున్న సమస్యలు ఇలా అనేకం ఉంటూనే ఉన్నాయి వాటి నుంచి బయటపడేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందా లేక వాటితోనే ముందుకు సాగుతోందా అన్నదే ఒక సందేహంగా పేర్కొంటారు.



**బాబాయ్ తోనే అంతా :**

వైసీపీకి వివేకాకు రాజకీయ సంబంధం కంటే వ్యక్తిగత సంబంధమే ఎక్కువ. ఆయన జగన్ కి సొంత బాబాయ్. వైఎస్సార్ కి సొంత తమ్ముడు. దాంతో పాటు ఆయన కూడా రాజకీయాల్లో చురుకైన పాత్ర నిర్వహిస్తూ వచ్చారు. ఇక చూస్తే కనుక వైఎస్సార్ మరణించినపుడు వైఎస్ వివేకానందరెడ్డి ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. జగన్ కాంగ్రెస్ ని వీడినపుడు ఆయన కాంగ్రెస్ ని అట్టిపెట్టుకునే ఉన్నారు. అదే పార్టీ ఆయనకు వ్యవసాయ మంత్రిగా అవకాశం ఇచ్చింది. ఆయననే వైఎస్ విజయమ్మ మీద కాంగ్రెస్ అభ్యర్థిగా పులివెందుల నుంచి పోటీకి పెట్టింది. అలా వైసీపీకి ఆయన తొలి రోజులలో ఎదురు నిలిచే వచ్చారు.

**వైసీపీలో సైతం అలా :**

ఇక వైసీపీలోకి ఆయన 2014 ఎన్నికల ముందు వచ్చారు. ఆయన వైసీపీ విజయానికి ఆ ఎన్నికల్లో కృషి చేశారు అని చెబుతారు. ఇక 2016లో ఆయనకు స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ టికెట్ ఇస్తే ఓటమి పాలు అయ్యారు. ఇక 2019లో ఆయన మరోసారి వైసీపీ విజయానికి ప్రచారం చేస్తూనే దారుణ హత్యకు గురి అయ్యారు. ఈ హత్య ఎవరు చేశారు అస్మదీయులా తస్మదీయులా అన్న నిజాన్ని సీబీఐ నిగ్గు తేల్చలేకపోయింది. వైఎస్ వివేకాను హత్య చేసిన వారు అంటూ ఆయన కుమార్తె సునీత అయితే వైసీపీలోని కీలక నేతల వైపు వేలెత్తి చూపిస్తోంది.

**కొలిక్కి రాని కేసుతో :**

ఈ కేసు ఒక కొలిక్కి అయితే రావడం లేదు. శాఖాపరంగా తమ దర్యాప్తు పూర్తి అయింది అని సీబీఐ చెప్పవచ్చు కానీ రాజకీయంగా ఈ కేసు ఎప్పటికీ క్లోజ్ అయ్యేది ఉండదనే అంటున్నారు వైఎస్ కుమార్తె వేళ్ళు వైసీపీ మీద చూపిస్తున్నాయి. దాంతో వైసీపీకి తీవ్ర ఇరకాటంగానే ఉంటోంది. 2024 ఎన్నికల్లో వైఎస్ వివేకా హత్య కేసు విషయంలో వైఎస్ షర్మిల సునీత చేసిన ప్రచారం మీద వైసీపీ మీద తీవ్రంగా విమర్శించిన నేపథ్యంలో ఆ పార్టీ ఎంతగా నష్టపోయింది అందరికీ తెలిసిందే. ఇపుడు పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక వచ్చింది. దీంతో మరోసారి సునీత తన తండ్రి హత్యను గుర్తు చేసుకుంటూ వైసీపీ మీదనే ఘాటు విమర్శలే చేశారు.

**వెంటాడుతున్న వివేకా :**

వైసీపీని వివేకా ఒక విధంగా వెంటాడుతున్నారా అన్న చర్చ సాగుతోంది. వైసీపీ 2024 ఎన్నికల్లో ఓడింది. కానీ దారుణమైన పరాజయం పునాదులలో నుని బలంగా ఉన్న చోట సంభవించింది అంటే దానికి కారణం వివేకా హత్య కేసు అనే విశ్లేషిస్తారు ఈ విషయంలో వైసీపీ తన సత్య సంధతను ఎక్కడ నిరూపించుకుంటుందో తెలియదు కానీ ఆ పార్టీకి అయితే రాజకీయంగా మాత్రం ఇబ్బందులు తెచ్చేది గానే ఉంది. ప్రత్యర్థులు రాయలసీమకు వచ్చినపుడల్లా ఈ హత్య కేసుని ప్రస్తావిస్తారు దాంతో వైసీపీకి ఇరాకాటంగానే ఉంటుంది అని అంటున్నారు. మరి వైసీపీ తన ప్రత్యర్థులతో పోరాటం చేస్తోంది కానీ వివేకా రూపంలో ఎదురవుతున్న ఇబ్బందులకు పరిష్కారం కనుగొనలేకపోతోంది. అలా కనుగొన్న నాడే వైసీపీకి పులివెందుల అయినా కడప అయినా రాయలసీమ అయినా పూర్తి పూర్వ వైభవం దక్కుతుందన్న విశ్లేషణలు అయితే ఉన్నాయి. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# రేవంత్‌కు ఇన్సల్ట్ జరిగిందా?.. ఏంటీ చర్చ!

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అవమానం జరిగిందా? ఆయన ఆవేదన చెందారా? అంటే.. ఔననే అంటున్నారు కాంగ్రెస్ నాయకులు. ఈ విషయంపై ప్రతిపక్షాలు కూడా కామెంటు చేస్తున్నాయి. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం కోసం వేచి చూస్తున్నారు. అయితే.. ఈ విషయంలో జోక్యం చేసుకుని కేంద్రం బిల్లుకు అడ్డు పడుతోందన్న వాద నను రేవంత్ రెడ్డి వినిపిస్తున్నారు. అయితే.. ఢిల్లీలో ధర్నా చేయడం ద్వారా.. జాతీయస్థాయిలో తమ డిమాండ్‌ను చర్చించేలా చేయాలని ప్లాన్ చేశారు. అది జరిగింది. ఇక, ఈ పరిణామాలు ఇలా ఉంటే.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయి.. ఈ విషయంపై ఏదో ఒకటి తేల్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. దీనికి గాను.. ఆయన అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అంటే.. పక్కా ప్రూఫులు, బీసీలపై చేయించిన కులగణన రిపోర్టు.. వంటివాటిని కూడా సిద్ధంగా ఉంచుకున్నారు. రాష్ట్రపతి ఏం కోరినా సమర్పించేలా అధికారులనుకూడా రెడీ చేశారు. అయితే.. రాష్ట్రపతి అప్పాయింట్‌మెంటు విషయంలోనే సీఎం రేవంత్‌కు ఇన్సల్ట్ జరిగిందనే చర్చ తెర మీదికి వచ్చింది. తొలుత రాష్ట్రపతి కార్యాలయం నుంచి అప్పాయింట్‌మెంటును ఖరారు చేస్తూ.. సమా చారం అందినట్టు ప్రచారం జరుగుతోంది. కానీ.. గంటలోనే ఈ సమాచారం డిలీట్ కావడం.. దీనిపై ఎలాం టి అప్‌డేట్ లేకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి కూడా.. రాష్ట్రపతి



అప్పాయింట్మెంటుపై ఆసక్తికర వ్యాఖ్య లు చేశారు.

రాష్ట్రపతి అప్పాయింట్‌మెంటు ఇచ్చే విషయంలోనూ కేంద్ర పెద్దలుజోక్యం చేసుకుంటున్నా రని అన్నా రు. ఇది ప్రజాస్వామ్యంలో మంచిది కాదరని.. రాజ్యాంగ బాధ్యతలు నిర్వర్తించే వారిని కూడా తమ చెప్పు చేతల్లో పెట్టుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. ఇప్పటికే రెండు రోజులు గడుస్తోందని.. రాష్ట్రపతి అ ప్పాయింట్‌మెంటు కోసం వేచి చూస్తున్నామని అన్నారు. ఈ పరిణామాలపై ఇటు కాంగ్రెస్ పార్టీ నాయ కులు.. అటు విపక్ష నాయకులు కూడా అవమానం జరిగిందనే వ్యాఖ్యలు చేస్తున్నారు. మరి ఎప్పటికి రేవంత్‌కు రాష్ట్రపతి అప్పాయింట్‌మెంటు లభిస్తుందో చూడాలి.

# కేసీఆర్...జైలూ...రేవంత్ కామెంట్స్ వైరల్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణాలో రాజకీయం పీక్స్ కి చేరుకుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను ప్రభుత్వానికి అప్పగించడంతో ఒక్కసారిగా పాలిటిక్స్ హీటెక్కింది ఈ నివేదికలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మీద ఆరోపణలు ఉన్నాయి. అలాగే ప్రాజెక్ట్ ని పెద్ద ఎత్తున అప్పులు తెచ్చి అనవసర వ్యయం చేశారు అన్నది కూడా నివేదిక చెబుతోంది. దాంతో ఈ ప్రాజెక్టు నివేదికను అసెంబ్లీలో పెట్టి అందరి అభిప్రాయం తీసుకుని ఆ మీదట చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం అనుకుంటోంది అన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిజంగా ఈ కేసులో ఏమవుతుంది అన్న చర్చ అయితే అందరిలో ఉంది.

**కేసీఆర్ కేరాఫ్ ఫాం హౌస్ :**

తెలంగాణా జాతిపితగా తన పార్టీ క్యాడర్ చేత అభిమానుల చేత గొప్పగా పిలిపించుకునే కేసీఆర్ గత రెండేళ్ళుగా ఎర్రవెల్లి ఫాం హౌస్ కే పరిమితం అయ్యారు. ఆయన బయటకు పెద్దగా రావడం లేదు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఆయనను చూసేందుకు కూడా అభిమానులకు క్యాడర్ కి కూడా అంతగా అవకాశం అయితే దక్కడం లేదు ఒక విధంగా చూస్తే కేసీఆర్ కొందరు పార్టీ ముఖ్యులతో తప్ప ఎవరినీ కలవడం లేదు అని అంటున్నారు. దాంతో అదే ఆయనకు స్వీయ నిర్బంధంగా మారిందా అన్నది కూడా ప్రత్యర్థుల విమర్శగా ఉంది.

**అంతకంటే పెద్ద శిక్ష :**

తెలంగాణాను సాధించిన నేతగా రెండు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కి తెలంగాణాలో ఇపుడు అధికారం పోయింది. దాంతో ఆయన జనాలకు దూరంగా ఫాం హౌస్ లో ఉంటున్నారు. ఒక విధంగా ఆయనకు ఆయనే స్వీయం నిర్బంధంలో ఉంటున్నారు అది చాలాదా అంటున్నారు తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి. ఆయనకు అంతకంటే పెద్ద శిక్ష వేరేగా కావాలా అని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ ఉన్న ఎర్రవెల్లి ఫాం హౌస్ కి చర్లపల్లి జైలుకు పెద్ద తేడా ఏముంది అంటూ రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఎక్కడ అయినా ఒక్కటేగా అని అంటున్నారు.

**కక్ష సాధింపు లేదా :**

తనకు కేసీఆర్ మీద రాజకీయ కక్ష ఏమీ లేదని ఆయన విషయంలో కక్ష సాధింపు చర్యలు తీసుకోమని కూడా చెబుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో నివేదిక మీద అసెంబ్లీలో చర్చించి ఆ మీదట ఏ రకమైన చర్యలు తీసుకోవాలో తీసుకుంటామని ఆయన అంటున్నారు. రేవంత్ రెడ్డి మాటలు బట్టి చూస్తే కేసీఆర్ కి జైలు అరెస్టు ఇలాంటివి అన్నీ ఏమీ ఉండవనే అంటున్నారు ఆయన విషయంలో తనకు కన్సర్న్ ఉందని అందుకే ఆయన అనారోగ్యం పాలు అయినపుడు కూడా వెళ్ళి పరామర్శించాను అని చెబుతున్నారు.

**అంతా వ్యూహాత్మకమేనా :**

జైలుకు కేసీఆర్ ని పంపుతారు అన్న వార్తలు ఒట్టివి అన్నది రేవంత్ రెడ్డి మాటలు స్పష్టం చేస్తున్నాయి. కేసీఆర్ ని నిజంగా ఈ వయసులో జైలుకు పంపిస్తే అది కచ్చితంగా కాంగ్రెస్ కే బూమరాంగ్ డెసిషన్ అవుతుంది అని అంటున్నారు. పైగా కేసీఆర్ కి ఒక్కసారిగా సానుభూతిని అందించిన వారు అవుతారని అంటున్నారు. జైలుకు వెళ్ళిన వారు అంతా విజేతలుగానే ఉన్నారని రాజకీయ వర్తమానం నిరూపిస్తోంది. అందుకే కేసీఆర్ విషయంలో కాంగ్రెస్ తొందరపడదనే అంటున్నారు. మొత్తానికి ఎర్రవెల్లి ఫాం హౌస్ చర్లపల్లి జైలు రెండూ ఒక్కటే అని రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ మాత్రం వైరల్ అవుతున్నాయి

# నన్ను రిలీజ్ చేసి వేలంలోకి పంపండి.. రాజస్థాన్‌కు సంజు శాంసన్ గుడ్ బై




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరనున్నాడనే వార్తలు గత కొంతకాలంగా బాగా వైరల్ అయ్యాయి. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ శాంసన్ ను జట్టులోకి తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నట్టు తెలిపి ఈ వార్తలకు మరింత బలం చేకూర్చాడు. ఆ తర్వాత సంజు రాజస్థాన్ జట్టులోనే 2026 ఐపీఎల్ సీజన్ వరకు ఉంటాడనే వార్తలు చర్చనీయాంశమయ్యాయి. అయితే ఇప్పుడు సంజు శాంసన్ విషయంలో మరో కొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ వికెట్ కీపర్ బ్యాటర్ వేలంలోకి వెళ్లనున్నట్టు దాదాపు కన్ఫర్మ్ అయినట్టు సమాచారం. సంజు చెన్నై జట్టులో చేరడం సంగతి పక్కన పెడితే అతను రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఉండడానికి ఆసక్తి చూపించినట్టు సమాచారం. రాజస్థాన్ ఫ్రాంచైజీని విడుదల చేయాలని అధికారికంగా రిక్వెస్ట్ చేసినట్టు క్రిక్‌బజ్ కన్ఫర్మ్ చేసింది. గురువారం (ఆగస్టు 7) క్రిక్‌బజ్‌లో నివేదిక ప్రకారం, సామ్సన్, రాజస్థాన్ రాయల్స్ కు మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నాయని.. తనని వేలంలోకి పంపాల్సిందిగా సంజు కోరినట్టు తెలుస్తోంది. సామ్సన్ ఇకపై రాయల్స్‌తో కొనసాగాలని కోరుకోవడం లేదని అతని కుటుంబ సభ్యులు బహిరంగంగా చెబుతున్నారు.

ఐపీఎల్ చరిత్రలో రాజస్థాన్ రాయల్స్ తరపున సంజు శాంసన్ అత్యధిక మ్యాచ్ (149) లు ఆడాడు. అంతేకాదు ఈ ఫ్రాంచైజీ తరపున 4027 పరుగులతో టాప్ స్కోరర్ గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్ లో 2021 సీజన్‌కు ముందు సామ్సన్ రాజస్థాన్ కెప్టెన్ గా ఎంపికయ్యాడు. గత నాలుగు సీజన్ లలో శాంసన్ మొత్తం 67 మ్యాచ్‌ల్లో కెప్టెన్సీ చేసి 33 విజయాలను అందించాడు. 2025లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఘోరంగా ఆడింది. 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు విజయాలతో 9వ స్థానంలో నిలిచింది. ఈ సీజన్ లో ఓవరాల్ గా తొమ్మిది మ్యాచ్‌ల్లో 35.62 సగటు.. 140.39 స్ట్రైక్ రేట్‌తో శాంసన్ 285 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో శాంసన్ కేవలం ఒక హాఫ్ సెంచరీ మాత్రమే చేశాడు.

**శాంసన్ పై మాకు ఆసక్తి ఉంది:**

"మేము సంజు శాంసన్ ను ఖచ్చితంగా మా జట్టులో పరిగణిస్తాము. అతను ఒక ఇండియన్ బ్యాటర్.. వికెట్ కీపర్ కూడా.

అదే విధంగా ఇన్నింగ్స్ ను కూడా ఓపెన్ చేయగలడు. అతను మాకు అందుబాటులో ఉంటే, ఖచ్చితంగా మా స్క్వాడ్ లో తీసుకోవడానికి ప్రయత్నిస్తాం. మేము ఇంకా ట్రేడ్ ఆప్షన్స్ ను ఇంకా నిర్ధారించుకోలేదు. కానీ అతడిని మా జట్టులో తీసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నాం. రాజస్థాన్ రాయల్స్‌తో మేము ఇంకా అధికారికంగా ఏమీ మాట్లాడలేదు". అని సూపర్ కింగ్స్ అధికారి ఒకరు అన్నారు.

# టేలర్ కంబ్యాక్ అదుర్స్.. మూడున్నరేళ్లు క్రికెట్ ఆడకపోయినా టాప్ స్కోరర్



**హైదరాబాద్ పెన్ పవర్:** జింబాబ్వే మాజీ కెప్టెన్ బ్రెండన్ టేలర్ పై ఐసీసీ నిషేధం ముగిసిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్ లోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. న్యూజిలాండ్‌తో గురువారం (ఆగస్టు 7) ప్రారంభమైన రెండో టెస్టు ప్లేయింగ్ 11లో చోటు దక్కించుకున్నాడు. జింబాబ్వే క్రికెట్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ బ్యాటర్ గా పేరున్న టేలర్ తన కంబ్యాక్ మ్యాచ్ లో అదరగొట్టాడు. జట్టు విఫలమైనా తాను మాత్రం రాణించాడు. 44 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఈ టెస్టులో మొదట బ్యాటింగ్ కు దిగిన జింబాబ్వే 125 పరుగులకే ఆలౌటైంది. వీటిలో టేలర్ 107 బంతుల్లో 6 ఫోర్లతో 44 పరుగులు చేసి జట్టు పరువును కాపాడాడు. 39 ఏళ్ల టేలర్ సెప్టెంబర్ 2021లో అకస్మాత్తుగా రిటైర్ అయిన తర్వాత ఎలాంటి క్రికెట్ ఆడుతూ కనిపించలేదు. టేలర్ 2004 నుంచి 2021 మధ్య జింబాబ్వే తరపున 34 టెస్టులు ఆడాడు. 36.25 యావరేజ్ తో 2320 పరుగులు చేశాడు. వీటిలో 6 సెంచరీలు, 12 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రీ ఎంట్రీలో ఈ వెటరన్ బ్యాటర్ ఫామ్ పై అనుమానాలు నెలకొన్నాయి. అయితే అందరి అంచనాలకు చెక్ పెడుతూ టేలర్ అద్భుతంగా రాణించాడు. కఠినమైన న్యూజిలాండ్ బౌలర్లను ఎదర్కొంటూ తనలోని పాత ఫామ్ ఇంకా అలాగే ఉందని నిరూపించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే తొలి ఇన్నింగ్స్ లో జింబాబ్వే 125 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన న్యూజిలాండ్ తొలి రోజు ఆట ముగిసేసరికి వికెట్ నష్టానికి 174 పరుగులు చేసింది.

**అసలేం జరిగిందంటే..?**

2022 లో బ్రెండన్ టేలర్ పై ఐసీసీ బ్యాన్ విధించింది. ఫిక్సింగ్ కు పాల్పడ్డాడని ఒప్పుకున్న టేలర్ కు..ఐసీసీ యాంటీ కరప్షన్ కోడ్ లో ఐసీసీ యాంటీ డోపింగ్ కోడ్ ను ఉల్లంఘించినందుకు అతడి మీద మూడున్నరేళ్ల పాటు నిషేధం వేసింది. 2019లో ఓ భారత వ్యాపారవేత్త, తనను మ్యాచ్ ఫిక్సింగ్ చేయమని బెదిరించాడని, అందుకు అతను 15 వేల అమెరికన్ డాలర్లు ఆఫర్ చేశాడని ట్విటర్ వేదికగా ఆరోపణలు చేయడం అప్పట్లో సంచలనంగా మారింది. 2021 సెప్టెంబర్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన టేలర్.. 2019లో ఓ ప్రముఖ భారత వ్యాపారవేత్త ఆహ్వానం మేరకు భారత్‌కు వచ్చానని, ఆ సందర్భంగా ఓ పార్టీలో కొందరు తనకు కొకైన్ ఆఫర్ చేశారన్నాడు. తాను కొకైన్ సేవిస్తుండగా వీడియోలు తీసి బెదిరించడం మొదలుపెట్టారని, ఈ క్రమంలోనే మ్యాచ్ ఫిక్సింగ్ కూడా చేయమన్నారని సంచలన స్టేట్‌మెంట్‌ను విడుదల చేశాడు.

# ఒకే ఫార్మాట్ లో 650 వికెట్లు.. టీ20 నెంబర్ వన్ బౌలర్‌గా ఆఫ్ఘనిస్తాన్ స్టార్ స్పిన్నర్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 క్రికెట్ లో ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కు ప్రత్యేక స్థానం ఉంది. ప్రపంచంలో ఎక్కడ క్రికెట్ లీగ్ జరిగినా ఈ ఆఫ్ఘన్ స్పిన్నర్ ను పోటీ పడి మరీ తీసుకుంటారు. దశాబ్ద కాలానికి పైగా టీ20 క్రికెట్ లో తనదైన మార్క్ చూపిస్తున్నాడు. ఇప్పటికీ రషీద్ స్పిన్ బ్యాటర్లకు ఒక సవాలే. తన స్పిన్ మాయాజాలంతో టీ20 క్రికెట్ లో ఎన్నో రికార్డులు తన పేరిట లిఖించుకున్న రషీద్ ఖాన్.. తాజాగా టీ20 క్రికెట్ లో చరిత్ర సృష్టించాడు. టీ20 ఫార్మాట్ లో అత్యధిక వికెట్లు తీసుకొన్న బౌలర్ గా రికార్డులకెక్కిన రషీద్.. ఈ ఫార్మాట్ లో మరో సరికొత్త రికార్డ్ ను నెలకొల్పాడు. టీ20 ఫార్మాట్ లో 650 వికెట్లు తీసిన తొలి ఆటగాడిగా రషీద్ ఖాన్ చరిత్ర పుటల్లో తన పేరును లిఖించుకున్నాడు. మంగళవారం (ఆగస్టు 5) లార్డ్స్‌లో జరిగిన ది హండ్రెడ్ లీగ్ తొలి మ్యాచ్ లో ఈ ఆఫ్ఘన్ స్పిన్నర్ ఈ ఘనతను అందుకున్నాడు. ఓవల్ ఇన్విన్సిబుల్స్ తరపున ఆడుతున్న రషీద్ లండన్ స్పిరిట్‌పై మూడు వికెట్లు పడగొట్టి ఈ మైలురాయిని చేరుకున్నాడు. వేన్ మాడ్సెన్, లియామ్ డాసన్, ర్యాన్ హిగ్గిన్స్‌లను ఔట్ చేసి ప్రత్యర్థి జట్టు 80 పరుగులకే ఆలౌట్ అయ్యేలా చేశాడు. ఓవరాల్ గా టీ20 క్రికెట్ లో రషీద్ ఖాన్ 478 ఇన్నింగ్స్‌ల్లో 18.54 సగటుతో 651 వికెట్లు పడగొట్టాడు. 582 మ్యాచ్‌ల్లో బ్రావో 631 వికెట్లతో రెండో స్థానంలో.. 589 వికెట్లతో వెస్టిండీస్ మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ మూడో స్థానంలో కొనసాగుతున్నారు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్ (547), బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్ (498) వికెట్లతో నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు. 26 ఏళ్ల ఈ రషీద్ ఖాన్ ఇటీవలే జరిగిన ఐపీఎల్ సీజన్ 2025లో పెద్దగా రాణించలేదు. 15 మ్యాచ్‌లలో 57.11 సగటుతో 9 వికెట్లు మాత్రమే పడగొట్టగలిగాడు. ఐపీఎల్ లో విఫలమైనా హండ్రెడ్ లీగ్ లో ఈ ఆఫ్ఘన్ స్పిన్నర్ ఫామ్ లోకి వచ్చాడు.

# వాటిని కాదన్నందుకు హృతిక్ ఆవేదన







ఐశ్వర్య రాజేష్ తాజా ఫోటోలో జీవితంలోని సాధారణ క్షణాలను స్వీకరించింది

బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ 2 సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈనెల 14న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కాబోతుంది. ఎన్టీఆర్ కీలక పాత్రలో నటించిన కారణంగా తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. వార్ 2 సినిమా ట్రైలర్‌కి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో మేకర్స్ అదే పాజిటివ్ బజ్ కంటిన్యూ అయ్యే విధంగా ప్రమోషన్స్ చేస్తున్నారు. వార్ 2 సినిమా ప్రమోషన్‌లో భాగంగా హృతిక్ రోషన్ ఇటీవల ఒక చిట్ చాట్‌లో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ముఖ్యంగా కెరీర్ ఆరంభం నుంచి హృతిక్ వదులుకున్న కొన్ని ప్రాజెక్ట్‌ల గురించి చెప్పుకొచ్చాడు. ఆ ప్రాజెక్ట్‌ల గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ చర్చ జరుగుతోంది.

అమీర్ ఖాన్ దిల్ చహ్తే హై

హృతిక్ రోషన్ కెరీర్ ఆరంభంలో 'దిల్ చహ్తే హై' చేయాల్సి ఉంది. ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో 2001లో ఆ సినిమా ఛాన్స్ హృతిక్ రోషన్ వద్దకు మొదట వచ్చిందట. కొన్ని కారణాల వల్ల ఆ సినిమాను హృతిక్ చేయలేక పోయాడు. అదే సమయంలో మంచి జోష్ లో ఉన్న అమీర్ ఖాన్ ఆ సినిమాను చేశాడు. అమీర్ ఖాన్ చేసిన దిల్ చహ్తే హై సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాను వదిలేసినందుకు ఖచ్చితంగా హృతిక్ రోషన్ ఫీల్ అవుతూ ఉంటాడని అంతా అనుకుంటూ ఉంటారు. తాజాగా అదే విషయాన్ని గురించి హృతిక్ రోషన్ మాట్లాడుతూ ఆ సినిమాను చేయలేకపోయినందుకు ఖచ్చితంగా బాధగా ఉందని, ఒక మంచి సినిమా మిస్ అయినందుకు చింతించకుండా ఎలా ఉంటామని అన్నాడు.

**3 ఇడియట్స్ హృతిక్ రోషన్ చేయాల్సింది**

దిల్ చహ్తే హై సినిమా తర్వాత రాజ్ కుమార్ హిరానీ దర్శకత్వంలో చేయాల్సిన '3 ఇడియట్స్' సినిమాను సైతం వదిలేసినట్లు హృతిక్ రోషన్ చెప్పుకొచ్చాడు. ఆ సినిమా కథ విషయంలో చర్చలు జరుగుతున్న సమయంలోనే కొన్ని కారణాల వల్ల తప్పుకున్నట్లు హృతిక్ చెప్పుకొచ్చాడు. ఆ సినిమాను ఆమీర్ ఖాన్ చేయడం, భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం తెలిసిందే. 3 ఇడియట్స్ కమర్షియల్‌గా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా ఒక గొప్ప సినిమాగా ఇండియన్ సినీ చరిత్రలో నిలిచిపోయింది. అలాంటి సినిమాను మిస్ అయినందుకు ఖచ్చితంగా చింతిస్తున్నాను అంటూ హృతిక్ రోషన్ తన ఆవేదన వ్యక్తం చేశాడు. మంచి కథలు, మంచి సినిమాలు అప్పుడప్పుడు మిస్ కావడం అందరికీ సహజమే.

**వార్ 2 బాక్సాఫీస్ ను షేక్ చేయడం ఖాయం**

ఆ రెండు సినిమాలను మిస్ చేసుకున్నందుకు చింతిస్తున్నాను అంటూనే ఆ రెండు సినిమాలు అమీర్ ఖాన్ వంటి మంచి నటుడు చేయడం వల్ల లాభం పొందాయి అని నేను భావిస్తున్నాను అన్నాడు. గొప్ప సినిమాలకు మంచి నటులు అవసరం. ఆ కథలు అమీర్ ఖాన్ కి మరింతగా సెట్ అయ్యాయి అనిపిస్తుందని హృతిక్ రోషన్ చెప్పుకొచ్చాడు. ఆ సినిమాలు నేను చేసి ఉంటే బాగుండేది అని అనుకోవడం తో పాటు అమీర్ ఖాన్ ఆ సినిమాలు చేయడం వల్ల మంచి ఫలితం దక్కింది అనేది ఆయన మాట. వార్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న హృతిక్ రోషన్ ఈ సినిమాతో అంతకు మించిన బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంటాను అనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. హృతిక్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఈ సినిమా ఖచ్చితంగా రూ.1000 కోట్ల సినిమా అంటున్నారు. మరి ఈ స్పై థ్రిల్లర్ ఏ మేరకు హిట్ అయ్యేనో చూడాలి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com